ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

శనివారం 20, జులై 2024 16 పేజీలు



# అన్నం గిన్నెకి చిల్లుపడింది



- కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలదేనా ఈ పాపం ?
- రాష్ట్ర విభజన నిబంధనలకు నిప్పు పెట్టారు
- పెదవాగు పునాదులకు ఎసరు తెచ్చారు
- "జిఆర్ఎంబి" అప్పగించాక ఇరిగేషన్ మరమ్మతులు ఎలా చేసింది
- రూ.1.20 కోట్లు తెలంగాణా సర్కార్ ఖర్చు చేయడం చట్టబద్ధమేనా
- రిజర్వాయర్ సామర్థ్యాన్ని ఆక్రమణలు చంపేస్తున్నాయని అనేక ఫిర్యాదులు
- అయినా జలవనరుల శాఖ ఎందుకు పట్టించుకోలేదు
- 16వేల ఎకరాలు సాగయ్యేదెలా
- నీటిపారుదల ఇంజనీర్లూ నిందలు మోస్తున్నారు

8వ పేజీలో...



# వీడని.. వానలు

2వ పేజీలో...

## నిండుతున్న జలాశయాలు

- భద్రాచలం వద్ద క్రమేపీ పెరుగుతున్న గోదావరి
- నీట మునిగిన కాళేశ్వరం పుష్కరఘాట్
- లక్ష్మీబ్యారేజ్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం
- మేడిగడ్డ బ్యారేజీలో 85 గేట్లు ఎత్తివేత
- తాలిపేరు ప్రాజెక్టులో 18 గేట్లు ఎత్తివేత
- భద్రాచలం ఏజెన్సీకి వరద ముప్పు



భద్రాచలం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రాన్ని వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా జలాశయాలు నీటితో నిండిపోయాయి. భద్రాచలం వద్ద గోదావరినీటి మట్టం క్రమేపీ పెరుగుతోంది. శుక్రవారం ఉదయం 23.2 అడుగులు ఉన్న గోదావరి మధ్యాహ్నం 12 గంటలకు 25.6 అడుగులకు చేరుకుని రాత్రి 8 గంటలకు 27.3 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. భద్రాచలం నియోజకవర్గంలోని

# సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

## -మావోయిస్టు మృతి

చర్ల ప్రభాతవార్త:

తెలంగాణ ఛత్తీస్‌ఘఢ్ సరిహద్దులోని ఎలిమిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిమల్లోడి అటవి ప్రాంతంలో ఛత్తీస్‌ఘఢ్ డిఆర్జి తెలంగాణ గ్రేహాండ్స్ బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగిన 2లో...






















# తెలంగాణను వీడని వానలు...

(మొదటి పేజీ తరువాయి..)

దుమ్ముగూడెం వద్ద 8.54 మీటర్ల గోదావరి ప్రవహిస్తోంది. ఏపీ కూనవరం శబరి వద్ద 5.83 మీటర్ల గోదావరి ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరితో రామాలయం పక్కనున్న గోదావరి స్నానఘట్టాలు నీటమునిగాయి. దీంతో భక్తుల స్నానాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. పర్ణశాల వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. శనివారంఉదయం నాటికి భద్రాచలం వద్ద గోదావరి 30 అడుగులు



దాటే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ వెల్లడించింది. ఇదిలా ఉండగా భద్రాచలం ఏజెన్సీ చర్ల తాలిపేరు ప్రాజెక్టు ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టుకు ఎగువ భాగాన ఉన్న ఛత్తీస్‌ఘడ్ నుంచి భారీగా వరద నీరు ప్రాజెక్టులోకి చేరుకోవడంతో శుక్రవారం ప్రాజెక్టు అధికారులు ప్రాజెక్టులో ఉన్న 25 గేట్లకు గాను 18 గేట్లు రెండు అడుగుల పై మేర ఎత్తి 17,704 క్యూసెక్కుల వరద నీటిని దిగువ భాగానికి విడిచిపెట్టారు. గోదావరి 43 అడుగులు దాటితే భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేస్తారు. 48 అడుగులు దాటితే రెండవ ప్రమాద హెచ్చరిక, 53 అడుగులు దాటితే మూడవ ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. ప్రస్తుతం గోదావరి క్రమేపీ పెరుగుతున్న నేపథ్యంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ శుక్రవారం జిల్లా అధికార యంత్రాంగంతో వరద సమీక్షా సమావేశం నిర్వహించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ కిన్నెరసాని నది పరివాహక ప్రాంతంలో పర్యటించి రక్షణ చర్యల గురించి అధికారులకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరి ప్రభావిత ప్రాంతంగా ఉన్న భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది. ఇదిలా ఉండగా ... జయశంకర్‌భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుష్కరఘాట్‌లు వరద నీటితో నిండిపోయాయి. కాళేశ్వరం వద్ద గోదావరి 8.320 మీటర్ల ఎత్తున ప్రవహిస్తోంది. లక్ష్మీబ్యారేజీ వద్ద నీటి ప్రవాహం కొనసాగుతుంది. మేడిగడ్డ లక్ష్మీబ్యారేజీ 85 గేట్లు ఎత్తి 3,10,080 క్యూసెక్కుల వరద నీటిని శుక్రవారం అధికారులు దిగువ భాగానికి విడుదల చేశారు. ఈ నెల 21వ తేదీ వరకు కూడా తుఫాన్ ప్రభావం ఉన్న నేపథ్యంలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని తెలుస్తుంది. ప్రధానంగా భద్రాచలం ఏజెన్సీకు వరద ముప్పు పొంచి ఉంది.

# హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తుంది

**షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి**

**బిజేపి తమిళనాడు రాష్ట్ర సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి**

ఖమ్మం,జులై 19, ప్రభాతవార్త:

హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలకు పాల్పడుతుందని ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రైతులందరికి రుణమాఫీ పూర్తి స్థాయిలో అందించాలని బిజేపి జాతీయ నాయకులు, తమిళనాడు సహాయ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. భారతీయ జనతాపార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని శ్రీశ్రీ హోటల్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా రుణమాఫీ అమలు చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ పార్టీ నేడు మాట మార్చి రేషన్‌కార్డు ఉన్న వారికే రుణమాఫీ అంటూ పలు రకాల ఆంక్షలు విధించి రైతాంగాన్ని మోసం చేస్తుందని విమర్శించారు.



గత పది సంవత్సరాల నుండి ఒక్క రేషన్‌కార్డు కూడా ఈ రాష్ట్రంలో కొత్తది మంజూరుకాలేదని, మరి ఇప్పుడు రేషన్‌కార్డు ఆధారంగా ఏవిధంగా రుణాలు మాఫీ చేస్తారని ప్రశ్నించారు. మహిళలకు 2000రూపాయల ప్రతినెల అందజేస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, అదే విధంగా గిరిజనులను కూడా ఈ ప్రభుత్వం మోసం చేసిందని రైతులను రైతుబంధు బదులు రైతు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చి ఎకరానికి రూ.15వేలు చెల్లిస్తామని హామీ ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ నేటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు క్రమశిక్షణ కమిటి ఛైర్మన్ మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఆవనికాంత్ పాండేజి, బిజేపి ఖమ్మంజిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఖమ్మంపార్లమెంట్ బిజేపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, దేవకి వాసుదేవరావు, సన్నె ఉదయ్‌ప్రతాప్, ఇవి రమేష్, శ్యామ్ రాథోడ్, నున్నరవికుమార్, దొడ్డ అరుణ, అత్తి విజయరెడ్డి, షమ్మి అనిత, పెరుమాళపల్లి విజయరాజు, చావా కిరణ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యకళాశాలలో కాంట్రాక్టు ఉద్యోగాల ప్రాథమిక జాబితా ప్రకటన

కొత్తగూడెం కలెక్టరేట్, జులై19 - ప్రభాతవార్త:

ప్రభుత్వ వైద్యకళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో 155 ఉద్యోగాల భర్తీకి వచ్చిన దరఖాస్తుల నుంచి ప్రాథమిక జాబితాను శుక్రవారం ప్రకటించారు. జాబితా వివరాలను జిల్లా అధికారిక వెబ్‌సైట్ కొత్తగూడెం. తెలంగాణ.గౌ.ఇన్‌లో ఉంచామని జిల్లా ఉపాధి కల్పనాధికారి విజేత తెలిపారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు వెబ్‌సైట్లో ఉంచిన జాబితాను పరిశీలించి, ఏమైనా అభ్యంతరాలుంటే ఆగస్టు 5లోగా లిఖిత పూర్వకంగా తెలియజేయాలని కోరారు. జాబితాలోని అభ్యర్థుల ధృవీకరణ పత్రాలను పరిశీలించినత అనంతరం మెరిట్ లిస్టును ప్రకటిస్తామని తెలిపారు.

## సరిహద్దుల్లో ఎదురుకాల్పులు

(మొదటి పేజీ తరువాయి..)

ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు మృతి చెందాడు. గ్రేహౌండ్స్ బలగాలు ఛత్తీస్‌ఘడ్ పోలీసు బలగాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఎలిమిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవి ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారం మేరకు జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఎదురుకాల్పుల అనంతరం ఆ ప్రాంతంలో సోదించగా మావోయిస్టు మృతదేహం లభ్యమైంది. యూనిఫామ్ కార్బైన్ గ్రెనేడ్ షూష్ విప్లవ సాహిత్యం లభ్యమైయ్యాని సమాచారం. ఘటనా ప్రాంతం చుట్టుపక్కన కూంబింగ్ జరుగుతున్నట్లు సమాచారం.

# సమస్యలు ఫుల్ పరిష్కారం నిల్

**పేరుకే అధికారులు, ప్రజా ప్రతినిధులు**

కార్పోరేషన్, జులై 19, ప్రభాతవార్త:



నగరపాలక సంస్థ పరిధిలోని 16వ డివిజన్‌లో శ్రీరామ్‌నగర్ రోడ్ నెం 13,14లో సీసి రోడ్స్, సైడ్ డ్రైన్స్ లేక మురికి కూపంలో ఉంటున్నామని డివిజన్ ప్రజలు వాపోతున్నారు. నిత్యం పాములు, పిచ్చి మొక్కల మధ్య నిరంతరం భయం భయంగా బతుకున్న పరిస్థితి అని వాపోయారు. ఎన్నికల సమయంలో కనపడే ఖద్దరు చొక్కాలవాళ్లు ఎటుపోయారని, ఓట్లు వేస్తే మా ఓట్లు కావాలని, మేము కట్టే టాక్స్‌లు, ఎల్ఆర్ఎస్‌లు ఈ కాలనీ నుండే ఎక్కువ ఆదాయం చెల్లిస్తున్నామన్నారు. అయినా ఈ కాలనీపై నాయకుల వివక్ష కొనసాగుతుందన్నారు. ఈ కాలనీ మొత్తం ఉద్యోగస్తులు నివాసం ఉంటున్నారన్నారు జూన్ 24న కాలనీలో కుక్కలబెడద తీవ్రంగా ఉన్నదని కుక్కల వల్ల మూడు ప్రమాదాలు జస్ట్ మిస్ అయ్యాయన్నారు. సహాయ కమీషనర్ సంపత్‌కు విషయం తెలియజేశమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కుక్కల సమస్య పట్ల స్పందించారు కాని నగర పాలక సంస్థ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. పాలకులు మారినా అభివృద్ధి శూన్యం అని కాలనీ వాసులు అభిప్రాయపడుతున్నారు.తక్షణమే అధికారులు స్పందించి మా సమస్యలను తీర్చాలని డివిజన్ ప్రజలు వాపోతున్నారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, జులై19 - ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటం పట్ల జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం ఆదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఇరిగేషన్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులతో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు గ్రామ స్థాయి నుంచి ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్టుల వద్ద ఇసుకబస్తాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రాజెక్టుల గేట్లు తెరిచే సమయంలో కింది గ్రామాలకు సమాచారాన్ని అందించాలన్నారు. గ్రామాల్లో పునరావాస కేంద్రాలను, వరద సాయానికి అవసరమైన పనిముట్లను సిద్ధం చేసుకోవాలన్నారు. వరదల్లో చిక్కుకునే వారిని రక్షించేందుకు అవసరమైతే హెలికాప్టర్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ఉపయోగించుకోవాలన్నారు. మణుగూరు, భద్రాచలం, అశ్వారావుపేట, చర్ల ప్రాంతాల్లో బోట్లను అందుబాటులో ఉంచాలని ఆర్డీవోకు సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠినచర్యలు ఉంటాయన్నారు.

## అద్వాన్నంగా పారిశుద్యం

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కార్మిక కాలనీలు, గనులు, డిపార్ట్‌మెంటుల్లో పారిశుధ్యం పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం పీవీకాలనీలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పీవీకాలనీ, బాంబేకాలనీ, కూనవరం, మల్లారం కాలనీలలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం దర్శనమిస్తుందన్నారు. యాజమాన్యం పారిశుధ్యంపై మెరుగైన చర్యలు తీసుకోవడంలేదన్నారు. విపరీతంగా దోమలు పెరిగి కార్మికులు రోగాలభారిన పడుతున్నారన్నారు. పందులు, కుక్కలు కాలనీలలో స్వైరవిహారం చేస్తున్నాయని, క్వార్టర్ల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి పాములు వస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఏరియా అధికారులు పారిశుధ్య పనులపై ప్రత్యేకశ్రద్ధ పెట్టాలని ఆయన కోరారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతేనే బయటికి రావాలి**

**- మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



జిల్లాలో భారీ, అత్యంత భారీవర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ రెడ్ ఎలర్ట్ జారీచేయడం జరిగిందని అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని, ముంపు ప్రాంతాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ముఖ్యంగా పశువుల కాపరులు, చిన్నచిన్న వాగులపక్కన ఉండే పంటపొలాల యజమానులు వాగులు దాటవద్దని, గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు ఎట్టిపరిస్థితుల్లో గోదావరిలోకి వెళ్లకూడదన్నారు. ప్రజలు ఏదైనా సమస్య ఉంటే 100కు వెంటనే డయల్‌చేయాలన్నారు. స్థానిక పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు. గ్రామాల్లో ఉండే చిన్నచిన్న వాగుల వద్దకు చేపలు పట్టేందుకు చిన్నపిల్లలు, వృద్ధులను ఎట్టిపరిస్థితుల్లో వెళ్లనివ్వవద్దన్నారు. ఈ సమావేశంలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్, ఎస్సైలు ప్రసాద్, రంజిత్‌లు పాల్గొన్నారు.

**- సైబర్ నేరగాళ్లపట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి**

రాష్ట్రప్రభుత్వం రైతురుణమాఫీ చేసిన సందర్భంగా రైతులు ఆనందంలో ఉన్నారని, ఇదే అదనుగా భావించి సైబర్ కేటుగాళ్లు రైతుల బ్యాంకు అకౌంట్లు హ్యాక్ చేసే ప్రమాదం ఉందని, రైతులు జాగ్రత్తగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఏదైనా వాట్సాప్ ద్వారా గుర్తు తెలియని మెసేజ్‌లు, ఓటీపీలు వచ్చినా స్పందించవద్దన్నారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల భారినపడితే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930లో ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన తహశీల్దార్ రాఘవరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*

మండలంలోని లోతట్టు ప్రాంతాల్లో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గోదావరి పరివాహక ప్రాంతాలతో పాటు వాగులు, చెరువులను పరిశీలించారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లోని ప్రజలు వాగులు, చెరువులలోకి వెళ్లవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లీలావతి, సర్వేయర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ టీచర్స్ సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలి

*అశ్వాపురం,జులై19,ప్రభాతవార్త.*



అంగన్‌వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్రప్రభుత్వం దృష్టి సారించాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా అధ్యక్షురాలు గోనె మని అధ్యక్షతన జరిగిన సమావేశంలో అరుణ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో బాత్‌రూమ్ సౌకర్యాలు పిల్లలకు ఆటస్థలాలు లేవని, సమ్మె చేసిన 24రోజుల వేతనం చెల్లించాలని, మంత్రి సీతక్క ప్రకటించిన రిటైర్‌మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రెండులక్షలు హెల్పర్‌కు లక్షరూపాయల జీఓను పాస్ చేయాలని, ప్రతినెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, రిటైరయిన టీచర్స్‌కు నెలకు 5వేల రూపాయలు ఫించన్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు నర్సమ్మ చిన్నారి పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

*అశ్వాపురం,జులై19,ప్రభాతవార్త.*



రాగల రెండురోజులలో భారీవర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసినందున మండలప్రజలు అప్రమత్తంగా వుండాలని సీఐ జి అశోక్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలని అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున దాటేందుకు సాహసం చేయొద్దని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో 100కి కాల్ చేయాలని తెలిపారు. గ్రామాల సమీపంలో వుండే వాగులలో చేపలు పట్టేందుకు పిల్లలు వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

## మొండికుంటలో రైతు రుణమాఫీ సంబురాలు

*అశ్వాపురం,జులై19,ప్రభాతవార్త.*



రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రైతులకు ఏకకాలంలో రెండులక్షల రూపాయలు రుణమాఫీ చేసే ప్రక్రియను గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించినందున శుక్రవారం మొండికుంటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొండాబత్తుల ఉపేందర్ మారోజు కృష్ణమాచారి అధికసంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

*కరకగూడెం,ప్రభాతవార్తః*

వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామంలో గురవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఏ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం దుర్గం దుర్గ అనే మహిళ(45) అనారోగ్య కారణాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందిందన్నారు. భర్త దుర్గం సంజీవ రైతు పని చేసుకుంటాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారని చెప్పారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.. కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు..

## అప్రమత్తత వేళ అధికారుల నిర్లక్ష్యం

**రెడ్ అలర్ట్‌లోను కార్యాలయంలో కనిపించని అధికారులు**

**సమయపాలనకు వారు చాలా దూరం**

*కరకగూడెం,ప్రభాతవార్తః*



సాధారణ పనిదినాల్లోనూ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించకుండా కార్యాలయాలకు వచ్చిపోతున్న అధికారగణం, కిందిస్థాయి సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాల్సిన సమయంలోను అదే నిర్లక్ష్యం కొనసాగిస్తున్నారు. నిదానంగా ఈ వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంతాంలో అత్యధికంగా ఉత్పన్నమయ్యే ప్రజా సమస్యల పట్ల కీలకంగా వ్యవహరించాల్సిన మండల స్థాయి అధికారులు కార్యాలయాలకు సమయానికి రాక పోవడం పట్ల సమస్యాత్మక ప్రంతాల ప్రజాలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మారుమూల గిరిజ మండలమైన కరకగూడెంలో మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు భివృద్ధి పనుల పనితీరు అత్యంత అద్వానంగా ఉంది. సాధారణ రోజుల్లోనూ కార్యాలయానికి మొక్కుడిగా వచ్చిపోతున్న అధికారగణం క్రింది స్థాయి సిబ్బంది జిల్లా స్థాయి అధికారులు కీలక ఆదేశాలు జారీ చేసిన సమయంలోనూ కార్యాలయానికి సమయానికి రావాలంటే అత్యంత భారమైన పనిగా భావిస్తున్నారు. రాష్ట వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపధ్యంలో ప్రభుత్వం జారీ చేసిన రెడ్ అలర్ట్ జోన్‌లో ఉన్ననటువంటి కరకగూడెం మండల అధజకారుల పనితీరు పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలంగా కార్యాలయంలోని కుర్చిలన్ని పని వేళల్లో ఖాళీగా దర్శనం ఇవ్వటంతో సమస్యల పట్ల వినతులు సమర్పించుకునేందుకు వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అవుతున్నారు. భారి వర్షాలతో వాగులు, వంకలు పొంగి పొర్లుతూ అనేక గ్రామాలకు మండలకేంద్రంతో రవాణా సౌకర్యం పూర్తిగా దెబ్బ తినటంతో తమ అసౌకర్యాలను అధికారులకు విన్నవించు కునేందుకు వచ్చి ప్రజలకు సమయ పాలన పాటించని సిబ్బంది మూలంగా బాదలు మరింతగా పెరుగుతన్నాయని ప్రజలు వాపోతున్నారు. సమస్య పట్ల కొద్ది రోజులుగా కరకగూడెం మండల పరిషత్ కార్యాలయంపై ప్రత్యేక దృష్టి సారించగా సమయపాలన పాటించని అధికారుల పనితీరు స్పష్టంగా దర్శన మిచ్చింది సమయానికి కార్యాలయాలకు రాని మండల పరిషత్ అధికారులను వివరణ కోరేందుంకు ప్రయత్నించగా సంభదిత అధికారులు స్పందిచక పోవటం గమనార్హం విషయం పట్ల రాజకీయ పార్టీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి

**సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోవాలి**

**కొమరం కాంతారావు సీపీఎం మండల కార్యదర్శి**

ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేస్తూ సమయపాలన పాటించని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కరకగూడెం మండల సీపీఎం కార్యదర్శి కొమరం కాంతారావు శుక్రవారం డిమాండ్ చేశారు. ఇటివల కురుస్తున్న వర్షాలకు కరకగూడెం మండలంలోని పలు చెరువులు, బ్రిడ్జిలు, రోడ్లు కోతకు గురయ్యాయి. గ్రామాల్లో మురుగు నీరు చేరి దోమలు పెరిగాయి సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. బాద్యతగా ఉండాల్సిన అధికారులు సమయాని రారు. వచ్చినా సమయం కంటే ముందే వెళ్లి పోతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే మండల అబివృద్ధి ఎలా జరుగుతుందని ఆయన అన్నారు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

*చర్ల, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీకృష్ణ, బండారు రామకృష్ణ, చీమకుర్తి భద్రం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడతగా రూ.లక్ష రుణమాఫీ చేసిన సందర్భంగా శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారని, కానీ చిత్తశుద్ధి ఉంటే అన్ని సాధ్యమేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించిందని అన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న కేసిఆర్ రూ.28వేల కోట్లు కూడా రైతు రుణమాఫీ చేయలేకపోయారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుండెపూడి సతీష్, బండి వేణు, రమేష్, రామకృష్ణ, లోహిత్, బాలు, వినోద్, ఈశ్వర్, వాసు, శివ, సిరిపురపు శివ, చీమకుర్తి సాయిచరణ్, పుల్లారావు, తోటమళ్ల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాచలం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాచలం డిపో నిర్మాణ మహాసభ శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో రీజనల్ సహాయ కార్యదర్శి మాచర్ల సుందరం అధ్యక్షతన జరిగింది. ఈ నిర్మాణ మహాసభలు భద్రాచలం డిపో అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్.విజయ్‌కుమార్, బీ.రమణరావు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కే.రాజేష్, ఛీఫ్ అడ్వైజర్‌గా ఎం.వీ.వెంకన్న, కోశాధికారిగా ఎస్కే ముగుద్దం సహాయ కార్యదర్శులుగా బీ.రాంబాబు, ఈ.ఎన్.కుమార్, జే.వాసు ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎం.సుధాకర్, గ్యారేజీ కార్యదర్శిగా ఈశ్వర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు మాట్లాడుతూ .. 20 జూలై 2024న ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ కార్యాలయం నందు అన్ని సంఘాలతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని సంఘాలను సంప్రదించిన తరువాత జేఏసీగా ఏర్పడి కార్యాచరణ ప్రకటించడంతో పాటు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయుట, డీఫైర్ కమిటీలను రద్దు చేసి యూనియన్ అనుమతించే విదంగా ప్రభుత్వంపై, యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జీ.ఎస్.నారాయణ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అత్యవసరం అయితేనే బయటకు రండి

-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు శుక్రవారం ఒక ప్రతిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. పశువుల కాపరులు, పంట పొలాలకు వెళ్ళే వారు వాగులు, వంకలు దాటవద్దని, వాగులు, వంకలు, చెరువులు వద్ద చేపలు పట్టేందుకు వెళ్లవద్దని, గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రేపటి నుంచి ఏరియా ఆసుపత్రి కార్మికుల సమ్మె -సీఐటీయూ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం స్థానిక ఏరియా హాస్పిటల్‌లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్య క్షుడు ఎం.బీ. నర్సారెడ్డి మాట్లాడుతూ .. ఏరియా ఆసుపత్రిలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న 80 మంది కాంట్రాక్ట్ కార్మికులకు గత 4 నెలలుగా వేతనాలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఎన్నిసార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను విన్నవించినా పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారని, కావున 21వ తేదీ నుంచి సమ్మెకు వెళ్ళడానికి నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అరకొర వేతనాలు కూడా సకాలంలో ప్రతి నెల ఇవ్వకపోవడం వల్ల అప్పుడు కూడా పుట్టని దుస్థితి ఏర్పడిందని, ఇటువంటి అనివార్య పరిస్థితుల్లో సమ్మెకు వెళ్తున్నామని కావున ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు గడ్డం స్వామి, ఏరియా హాస్పిటల్ బాధ్యులు రమాదేవి, కృష్ణ, నరసింహారావు, గీత, మమత, రమణమ్మ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ట్రైఫేడ్ సంస్థ ప్రోత్సాహం అభినందనీయం

-గిరిజనులు ఆర్థికంగా బలపడాలి

-ఎమ్మెల్యేలు డా.తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు

భద్రాచలం, ప్రభాతవార్త :

ఆదివాసీ గిరిజన మహిళలు స్వశక్తితో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వివిధ రకాల అటవీ ఉత్పత్తులతో పాటు చేనేత ఉత్పత్తులు, పౌష్టికారమైన ఆహార పదార్థాలు, దళారీల భారిన పడి మోసపోకుండా ట్రైఫేడ్ సంస్థ ద్వారా వాటి మన్నికను గుర్తించి, వారికి సరైన ధర నిర్ణయించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేయడం చాలా సంతోషకరమని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. శుక్రవారం గిరిజన భవనంలో రీజినల్ మేనేజర్ ట్రైఫేడ్ ఏపీ, టీజీ ఐటిడిఏ వారి ఆధ్వర్యంలో గిరిజన హస్తకళల ఉత్పత్తులు, విడివికే ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, చేనేత ఉత్పత్తుల ప్రదర్శన మేళను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వరరావు, ఐటిడిఏ యూనిట్ అధికారుల సమక్షంలో జ్యోతి ప్రజలన చేసి ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన మఠహిళలు ఇంటిపట్టునే ఖాళీగా ఉండకుండా కొంతమంది మహిళలు సొసైటీగా ఏర్పడి గిరిజనులకు, ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల వస్తువులను సొంతంగా తయారు చేసి అమ్మకాలు జరుపుకుని జీవనోపాధి పెంపొందించుకోవడంతో వారి కుటుంబాలను పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం జరుగుతుందని, ట్రైఫేడ్ సంస్థ వారు ఆ వస్తువులను గుర్తించి రాష్ట్రాల్లో కూడా వారికి ప్రదర్శన రూపంలో అవకాశం కల్పించి, జీవనోపాధి పొందేలా చూడాలని అన్నారు. ట్రైఫేడ్ సంస్థ వారు ఇప్పుడు వారు తయారు చేసిన వస్తువులను కాక కొత్త కొత్త వివిధ రకాల ఉత్పత్తులతో పాటు వేరే వాటిలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించాలని అన్నారు. శిక్షణ తీసుకున్న ఆదివాసీ గిరిజన మహిళలు ట్రిఫేడ్ సంస్థ వారు ఇచ్చే సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించి మీరు తయారు చేసే వస్తువులు నేరుగా వారికే అందజేయాలని, దళారీల భారిన పడకుండా సొంతంగా వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆయన మహిళలకు సూచించారు.



అనంతరం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన మహిళలు తయారు చేసే ప్రతి వస్తువు నాణ్యతతో కూడిందని, ఎటువంటి కల్తీ లేని వస్తువులను తినుబండారాలకు సంబంధించి ప్రతీది నాణ్యతతో కూడుకున్నదని, అటువంటి వస్తువులకు వారికి గిట్టుబాటు అయ్యేలా ధరను నిర్ణయించి కొనుగోలు చేయాలని, ఎందుకంటే ఏజెన్సీ ఏరియాలోని ఆదివాసీ మహిళల జీవన ప్రమాదాలు మెరుగుపరుచుకుని తయారుచేసిన వస్తువులు మంచి మార్కెటింగ్ చేసుకుని ఆర్థికంగా బలడాలని, ట్రీఫేడ్ సంస్థ వారు తయారు చేసిన వస్తువులు బాగా పరిశీలించి నమూనాలు సేకరించి మద్దతు ధర ప్రకటించి వారి జీవనోపాధికి సహకరించాలని అన్నారు. అనంతరం ట్రిఫేడ్ సంస్థ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ సంకె మాట్లాడుతూ .. ఆదివాసీ గిరిజన మహిళలకు చేయూతనందించి వారికి వివిధ చేనేత అటవీ ఉత్పత్తులు, ఇతర ఉత్పత్తులలో శిక్షణ ఇచ్చి వారి జీవనోపాధికి కృషి చేయడానికి పీఎం జన్మన్ పథకం ద్వారా ఈ యొక్క కార్యక్రమాన్ని 2019 -2020 సంవత్సరంలో 27 రాష్ట్రాల్లో ప్రారంబించామని, ఈ పథకం ముఖ్యంగా ఆదివాసీ గిరిజన మహిళల కోసమే ప్రారంభించడం జరిగిందని అన్నారు. వివిధ వృత్తులలో శిక్షణ ఇవ్వడానికి ప్రధాన వందన కేంద్ర వికాసం ద్వారా వివిధ రాష్ట్రాల్లోని వివిధ ఆదివాసీ తెగలకు శిక్షణ ఇచ్చి, వారు తయారు చేసే వస్తువులకు నాణ్యతతో కూడకున్నవి గుర్తించి వాటిని మార్కెటింగ్ చేయడానికి సహకరిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 6వేలు గిరిజనుల కుటుంబాలలోని ఆదివాసీ గిరిజన మహిళలు కొండరెట్లు, చెంచులు, తోటి,కులం తెగల కొరకు రూ.2.55కోట్లు కేటాయించడం జరిగింనది, అలాగే పీవీటీజీలకు రూ.25లక్షలు కేటాయించడం జరిగిందని అన్నారు. గిరిజనులకు శిక్షణ ఇచ్చి వివిధ రాష్ట్రాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా వీరు తయారు చేసిన వస్తువులను వారికి గిట్టుబాటు అయ్యేలా రేటు నిర్ణయించి 120 షోరూంలలో అమ్మకాలు జరిగేలా చూస్తామని, అంతర్జాతీయ స్థాయిలో ఎగ్జిబిషన్‌లు కూడా ఏర్పాటు చేయిస్తామని అన్నారు. అనంతరం గిరిజన మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి వస్తువులను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఎస్వో సురేష్‌బాబు, డీఎంజీసీసీ దావీద్, ట్రీఫిడ్ సంస్థ అకౌంటెండ్ నర్సింలు, అడ్మినిస్ట్రేషన్ అధికారి రాంబాబు, ఉద్యానవన అధికారి అశోక్, ఏసీఎంవో రమణయ్య, అకౌంటెంట్ కరీం, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, ట్రైఫేడ్ సంస్థ సిబ్బంది, ఐటిడిఏ సిబ్బంది, వివిధ వృత్తుల స్టాళ్ల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన అధ్యాపకుడు సాంబమూర్తికు సన్మానం

-ఘనంగా సన్మానించిన కళాశాల సిబ్బంది

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలురెడ్డిపాలెం గ్రామానికి చెందిన మిరియాల సాంబమూర్తి జంతు శాస్త్రంలో చేసిన పరిశోధనలకు గాను ఉత్తరప్రదేశ్‌లోని మోనాడ్ యూనివర్సిటీ పీహెచ్‌డీ పట్టా అందజేస్తూ డాక్టరేట్ ప్రకటించింది. మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జంతువాస్త్రం అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆయన డా.కపిల్‌కుమార్ అసోసియేట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో "ఎగ్జామినింగ్ ద రోల్ ఆఫ్ ప్రిడేటర్స్ ఆన్ స్ప్రెడింగ్ పేరాసైట్స్ అండ్ వైల్డ్ లైఫ్ డిసిజెస్" అనే అంశంపై పరిశోధనలు చేసి పరిశోధనా పత్రం సమర్పించగా .. మోనాడ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అందించింది. గతంలో కొత్తగూడెం రామచంద్ర డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం విద్యాబోధన చేసి, ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరులో జంతుశాస్త్రం అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. ఎంతోమంది విద్యార్థులు ఉన్నత చదువులలో ఎదగడానికి కృషి చేశారు. గౌరవ డాక్టరేట్ సాధించిన డా.మిరియాల సాంబమూర్తిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు స్టాఫ్ క్లబ్ తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ డా.బీ.శ్రీనివాస్ మాట్లాడుతూ .. పీహెచ్‌డీ సాధించడానికి సాంబమూర్తి చేసిన కృషిని అభినందించారు. భవిష్యత్తులో అత్యున్నతమైన స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జూపూడి అనిల్‌కుమార్, డా.అనురాధ, డా.రమేష్‌బాబు, జీ.రామ్‌తిరుపతి, డా.పీ.భాస్కరరావు, నాగిరెడ్డి, అశోక్, శిరీష, జబ్బర్ సతీష్, నవీన భోధనేతర సిబ్బంది తలక్‌ఆరా, ఎన్.రమేష్, దిలావర్ హుస్సేన్, నరసింహారావు, సుజాత తదితరులు పాల్గొన్నారు.


## దుమ్ముగూడెం కరకట్ట స్లూయిస్ వద్ద ముందు జాగ్రత్త చర్యలు

-గోదావరి వరద పెరుగుతుండడంతో

అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలోకి వరద నీరు చేరడంతో గోదావరి నీటి మట్టం క్రమేపీ పెరుగుతోంది. దుమ్ముగూడెం వద్ద గోదావరి నీట్టిమట్టం క్రమేపీ పెరుగుతుండడంతో ఇరిగేషన్ శాఖ అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ఇరిగేషన్ శాఖ ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు ఏఈ రాజుసుహాస్ ఆద్వర్యంలో దుమ్ముగూడెం కరకట్ట వద్ద ఉన్న అవుట్‌ఫాల్స్ స్లూయిస్‌ల వద్ద ఇసుక బస్తాలను అమర్చారు. స్లూయిస్‌ల నుంచి గోదావరి వరద లీకేజీ కాకుండా ముందస్తు చర్యలను చేపట్టారు. దుమ్ముగూడెం వద్ద గోదావరి కరకట్ట మూడు స్లూయిస్‌లు ఉన్నాయి. ఈ స్లూయిస్‌ల వద్ద ఇసుక బస్తాలు నింపి స్లూయిస్‌లకు అమర్చారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి రోజు రోజుకు పెరుగుతుండడంతో పటిష్ట చర్యలను చేపట్టారు. అలాగే దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వర్క్‌షాపు గ్రామాల మధ్య కరకట్ట బలహీనంగా ఉన్న ప్రదేశంలో కరకట్టకు ఇసుక బస్తాలను అమర్చి పటిష్ట పరిచారు. ఇరిగేషన్ సిబ్బంది, ఇరిగేషన్ ప్రిటింగ్ టెక్నిషియన్ ఎం.డీ.మస్తాన్‌వలీబేగ్, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణి ప్రమాదాలపై విచారణ జరిపించాలి

- బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సీఎండీని కలిసిన బీఎంఎస్ నేతలు

*కొత్తగూడెం టౌన్, జూలై 19 - ప్రభాతవార్త:*

తరచూ జరుగుతున్న సింగరేణి ప్రమాదాలపై విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపైన చర్యలు తీసుకోవాలని బొగ్గు పరిశ్రమల ఇంచార్జి, సేఫ్టీ ఆన్ స్టాండింగ్‌కౌన్సిల్ మెంబర్ కొత్తకాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణి పరిశ్రమలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపద్యంలో సీఎండీ బలరాంను హైదరాబాద్‌లో లక్ష్మారెడ్డి నేతృత్వంలో ఎస్‌సీఎంకేఎస్ - బీఎంఎస్ పదాధికారులతో కలిసి మాట్లాడుతూ... దేశవ్యాప్త బొగ్గుగని కార్మికుల ప్రమాదాల నివారణకు నిర్మూలనకు సేఫ్టీ అన్యువల్ ట్రైపార్టైడ్, సేఫ్టీ బైపార్టైడ్ సమావేశాల్లో జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలు కొనసాగించాలని, నియమ నిబంధనలు ఉన్నప్పటికీ సింగరేణి అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు నిర్లక్ష్యంతో నిబద్ధతలేని విధులు నిర్వహించి అనేక మంది కార్మికుల ప్రాణాలు బలిగొంటున్న సింగరేణి అధికార యంత్రాంగం, భూగర్భ గనులలో ఓపెన్‌కాస్టు ప్రాజెక్టులలో కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లు, కోల్ స్క్రీనింగ్ ప్లాంట్లలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పని స్థళాలను ముందుగా పర్యవేక్షించిన అనంతరం సురక్షితంగా విధులు నిర్వహించేందుకు సరైన వెంటిలేషన్ సురక్షితమైన పని సనత్రలాలు కలినపంచాలని మైనింగ్ స్టాఫ్ సోదరులకు ఏరియా ఫిక్స్‌వేషన్ నిర్ణయించాలని, లేని పక్షంలో పర్యవేక్షణ లోపం జరుగుతుందని, అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రక్షణ విభాగ పూర్తిస్థాయి వైఫల్యంతో ఓసీపీ టూలో జరిగిన ప్రమాదంలో వెంకటేశ్వర్లు (ఫిట్టర్), విద్యాసాగర్ (జనరల్ మజ్దూర్) కార్మికులు గని ప్రమాదంలో రక్షణ విభాగం వైఫల్యంతో చనిపోయారని విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎండీని కలిసిన వారిలో యాదగిరి సత్తయ్య, అప్పాని శ్రీనివాస్, యతిపతి సారంగపాణి, పొన్నమనేని వేణుగోపాలరావు, శ్రీరంగ పవన్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# ప్రతీపల్లెకు పక్కా రహదారుల నిర్మాణానికి కృషి

- ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నాం
- కనీస మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత
- రూ.4 కోట్ల పనులకు ఎమ్మెల్యేశంకుస్థాపన

*లక్ష్మీదేవిపల్లి, జూలై 19 - ప్రభాతవార్త:*

మారుమూల గ్రామాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించి గ్రామీణులకు ప్రయాణ సౌకరనయం మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నానని, కొద్ది రోజుల్లోనే రహదారుల సమస్య లేని గ్రామాలు ఆవిష్కృతం అవుతాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని రేగళ్ల గ్రామ శివారులో రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణం, లోతువాగు - మాదిగప్రోలు గ్రామాల మధ్య రూ.12 లక్షల వ్యయంతో నిర్మించనున్న చప్టా నిర్మాణానికి, రూ.25 లక్షల వ్యయంతో నిర్మించనున్న పెద్దతండా - మాన్యాతండా కాజ్‌వే నిర్మాణానికి, అదే విధంగా హేమచంద్రాపురం ఉన్నత పాఠశాలలో రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ భవనానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేరశారు. జోరువానను సైతం లెక్క చేయకుండా కూనంనేని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో మౌలిక వసతులు, అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇప్పటికే ఎన్‌ఆర్‌ఈజీఎస్,



డీఎంఎఫ్‌టీ, సీఎస్‌ఆర్ పథకాలు, వివిధ గ్రాంట్లతో నియోజకవర్గంలో అభివృదినద పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, త్వరలోనే గెలుపు ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నట్లు చెప్పారు. అభివృదినద పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, చంద్రగిరి శ్రీనివాసరావు, వసంత, జగన్‌మోహన్‌రావు, ధర్మరాజు, బోయిన విజయ్‌కుమార్, గోవిందు, కుంజా రాంబాబు, ఏఈ మోహన్, డీఈ రామకృష్ణ, ఈఈ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో చలపతిరావు, తహసీల్దార్ కేఆర్‌కే ప్రసాద్, ఎంఈవో జుంకీలాల్,ఏఈ రఘురాం, హెచ్‌ఎం శ్రీనివాసరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో నిర్వహించిన టెండర్లను తక్షణమే రద్దు చేయాలి

- టెండర్లు రద్దు చేయకపోతే కొత్తగూడెం బంద్‌కు పిలుపునిస్తాం

కొత్తగూడెం టౌన్, జూలై 19 - ప్రభాతవార్త: ఇటీవల నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన వారాంతపు సంత, దినసరి మార్కెట్, కబేళాల టెండర్లు తక్షనమే రద్దు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం తాటిపల్లి రెసిడెన్సీ హాల్‌లో టీపీసీసీ మెంబర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జే. బాలశౌరి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ... గత ఐదేళ్ల మున్సిపాలిటీ పాలకవర్గ పనితీరుపై తక్షణమే సమీక్ష జరపాలని, కోట్ల రూపాయల అవినీతి జరుగుతుంటే అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. అధికారులు, కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కనీస నిబంధనలు పాటించకపోవడం మూలంగా మున్సిపాలిటీకి సుమారు రూ.60 లక్షల గండి పడిందని, పాలకవర్గ అవినీతి, అక్రమాలను ప్రజలకు ఇంటింటికి తెలియజేస్తామని అన్నారు. డబుల్‌బెడ్‌రూం అవినీతికి పాల్పడిన అధికారులు ప్రజాప్రతినిధులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు కూసపాటి శ్రీనివాస్, యెర్రా కామేష్, మహ్మద్ జలాల్, డి.వీరన్న, శ్రీధర్, వాసం రామకృష్ణ దొర, రాజేష్ నాయక్, కురిమిల్ల శంకర్, ప్రసాద్, కౌన్సిలర్లు తంగెళ్ల లక్ష్మణ్, తలుగు అనీల్, మెరె భాస్కర్, వినయ్, న్యాయవాది సాధిక్‌పాషా పాల్గొన్నారు.



## కిన్నెరసాని ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

*కొత్తగూడెం క్రైం, జూలై 19 - ప్రభాతవార్త:*



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కిన్నెరసాఇన రిజర్వాయర్‌లోకి భారీగా వరదనీరు చేరుతుండటంతో అక్కడ ప్రస్తుత పరిస్థితిని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులను ప్రాజెక్టు ఇన్‌ఫ్లో అవుట్ ఫ్లో, స్టోరేజ్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కిన్నెరసాని నది పరివాహక లోతట్టు ప్రాంతాలను సందర్శించారు. రాబోయే రెండు రోజులు కూడా భారీ వర్షాలు ఉన్న నేపద్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కిన్నెరసాని నది గేట్లు ఓపెన్ చేసే సమయాల్లో లోతట్టు ప్రాంతాల ర్రపజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ గ్రామం నుంచి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. అనంతరం రాజాపురం, యానంబైలు గ్రామాల మధ్యలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని సందర్శించారు.




## రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతిచేకూరాలి

- కొదమసింహా పండురంగాచార్యులు



**కొత్తగూడెం టౌన్, జూలై 19 - ప్రభాతవార్త:** కొవ్వూరు రైల్వేలైన్ సాధన కమిటీ సభ్యుడు రాయల చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని కొదమసింహం పాండురంగాచార్యులు తెలిపారు. ూచంద్రశేఖర్ 2013-14లో తనతో పాటుగా, అనేకమంది సభ్యులు యుక్తంగా అఖిలపక్ష నాయకులు సభ్యులు కొత్తగూడెం నుంచి కొవ్వూరు వరకు 16 రోజులు పాదయాత్ర చేయడం అదే సంవత్సరంలో కేంద్ర రైల్వే శాఖ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఈ పాదయాత్రలో రాయల చంద్రశేఖర్ ప్రముఖ పాత్ర వహించాడని, అదే విధంగా న్యూడెమోక్రసీ కార్యకర్తలు ఈ పాదయాత్రకు ఎంతో సహకరించారు. దాదాపు 16 రోజులు సాగిన ఈ పాదయాత్రలో అఖిలపక్ష నాయకులతో యుక్తంగా రాయల చంద్రశేఖర్ హుషారుగా కార్యకర్తలకు ప్రతీరోజు అలసిపోకుండా పాల్గొన్నారన్నారు. ఆయన మరణం దురదృష్టకరమని, ఆయన ఆశ మేరకు అతి త్వరలో సత్తుపల్లి నుంచి కొవ్వూరు వరకు రైల్వే పనులు జరిగేందుకు తెలుగు రాష్ట్రాల సీఎంలు చొరవ చూపాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

- ఉల్వనూరు పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్



**కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్ సూచించారు. పాల్వంచ మండలంలోని ఉల్వనూరు పీహెచ్‌సీని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్‌సీలో అందుతున్న వైద్యంపై వాకబు చేశారు. వైద్యులకు పలు సూచనలు చేశారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించేలా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, వర్షాలు విస్తారంగా కురుస్తున్న తరుణంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఇందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది సిద్ధంగా ఉ9ండాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాలను వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట డాక్టర్ తేజశ్రీ, పాయం శ్రీను, డీపీఎంవో, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు దమ్మపేటలో జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

*కొత్తగూడెం స్పోర్ట్స్, జూలై 19 - ప్రభాతవార్త:*

జిల్లా అథ్లెటిక్స్ అససియేసన్ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా స్థాయి జావెలిన్, 100, 400 మీటర్ల పరుగుపందెం అంశాల్లో పోటీలను తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెంట్ స్కూల్ గ్రౌండ్ దమ్మపేటలో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ మహిధర్ తెలిపారు. 14,16,18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలబాలికల, స్త్రీ పురుషులు హాజరుకావాలని, ఆసక్తి ఉన్న వారు 7013552707 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

# రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యం

– రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ, జూలై 19 - ప్రభాతవార్త:

రైతుల శ్రేయస్సే ధ్యేయంగా, వారి సంక్షేమానికి నిత్యం పాటుపడుతున్న రైతు రాజ్యం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యమని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీ పథకానికి శ్రీకారం చట్టి లక్ష రూపాయల రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం చేసిన రుణమాఫీని హర్షిస్తూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. పాల్వంచ మండల పరిధిలోని పాండురంగాపురంలో రైతు సంబురాలు జరిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారత పార్లమెంట్ ప్రతిపక్ష నేత, అఖిల భారత కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పాండురంగాపురం గ్రామంలో ప్రభాత్‌నగర్, సూరారం గ్రామాల రైతులు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఒకే దఫా 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చారిత్రాత్మకమన్నారు. గతంలో వైఎస్ హయాంలో ప్రధానిగా మన్మోహన్‌సింగ్, ఇప్పుడు రేవంత్‌రెడ్డిల ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలే 2 లక్షల రూపాయల రుణమాఫీ చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండం వెంకన్న, ఎంపీటీసీ భూక్యా శంకర్, సొసైటీ డైరెక్టర్లు, సామా జనార్ధన్‌రెడ్డి, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, మాజీ డైరెక్టర్లు ఆడెపు చిన్న



వెంకట్రామయ్య, కల్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, సామా వెంకట్‌రెడ్డి, సాదం రామకృష్ణ, కలగల్లు నాగిరెడ్డి, బొబ్బల జీవన్‌రెడినడ, మార్గం అంకయ్య, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారీ, మసనం శ్రీనివాస్, పైడిపల్లి మహేష్, అజ్మీరా జగదీష్, ఉండేటి శాంతివర్ధన్, కట్టా వెంకట్రామయ్య, మల్లం వెంకన్న, కూరాకుల వెంకన్న, భూక్యా హుస్సేన్, గార్ల శ్రీను, పిట్టల శివ, ఇస్లావత్ లాలు, యాకూబ్ రెడ్డి, వీరభద్రం, బిచ్చ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు

ఎల్ఓసి చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

ములకలపల్లి, జూలై 19 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కొమ్ముగూడెంకు చెందిన కారం వెంకటేష్ కుమార్తె కారం విద్య శరణ్యకు నాలుగేళ్ళ క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కాగా తర్వాత ఎడమ చేయి చచ్చుబడిపోయింది. విద్యశరణ్యకు వైద్యం కోసం అనేక ఆసుపత్రులను తిప్పారు. మెరుగైన వైద్యం చేయించలేక దాతల కోసం ఎదురుచూస్తున్నారు. కాగా ఇటీవల నిమ్స్‌లో పరీక్షలు చేయగా వైద్యులు పాపకు మూడు సర్జరీలు అవసరం అవుతాయని తెలిపారు. ఒక్కో సర్జరీకి రూ.2.50లక్షలు అవుతాయని వైద్యులు పేర్కొన్నారు. కాగా వీరి ఇబ్బందులను గమనించిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1.10లక్షల ఎల్ఓసిని మంజూరి చేయించగా శుక్రవారం పాప తండ్రి వెంకటేష్‌కు కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, బత్తుల అంజి, కారం సుదీర్, శనగపాటి రవి, వేముల రోశయ్య, ఉమామహేశ్వరరావు, దుగ్గి సంపత్, నల్లి రాము, కీసరి రాజ్‌కుమార్‌ల చేతుల మీదుగా అందజేశారు. అయితే సర్జరీకి ఇంకా నగదు కావల్సి ఉండటంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు. దాతలు ఎవరైనా ఉంటే 9640266636 నెంబర్‌కు సంప్రదించి సహాయం చేయాలని కోరారు.

# పంచాయతీల్లో డ్రైడే కార్యక్రమాలు

– దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు

**చంద్రుగొండ, జూలై 19 - ప్రభాతవార్త:** ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా చంద్రుగొండ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్‌కాలనీలో డాక్టర్ తనూజ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. నీరు నిల్వ ఉన్న గుంటల్లో ఆయిల్ బాల్స్ వదలడం జరిగిందని, ఇళ్ల ముందు నీరు నిల్వ ఉన్న చోట తెమోఫాస్ స్ప్రేయింగ్ చేయడం జరిగిందని, చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ఇంటింటికి తిరిగి డీ వాటరింగ్ చేయడం, ఖాళీ కొబ్బరిబోండాల్లో, కూలర్లలో, ఇతర ఖాళీ ప్లాస్టిక్ డబ్బాల్లో, ఎప్పటికప్పుడు నిల్వ ఉన్న నీరు తొలగించడం జరిగిందని అన్నారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమకాటు నుంచి రక్షించుకొని ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల నుంచి కాపాడుకోవాలని తెలియజేయడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇమాం, హెచ్‌వీ సుమతి, ఏఎన్ఎం భవాని, ఆశాలు కుమారి, పుణనయవతి, ప్రవళిక, పంచాయతీ సిబ్బంది సారయ్య, అంగన్‌వాడీ టీచర్లు అరుణ, సుజాత, సరోజిని, మీనాక్షి ప్రజలు పాల్గొన్నారు.

# పునరుద్ధరణ, పునరావాస చర్యలు చేపట్టాలి

– వర్ష బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

– సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



**కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:** ఎడతెరిపి లేకండా కురుసునతన్న వర్షాలు, వరదలకు దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని, ఇండ్లు కోల్పోయిన పేదలకు, ముంపునకు గురైన గ్రామాల ప్రజలకు పునరావాసం కలినపంచి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా జిల్లా అధికారులను కోరారు. స్థానిక శేషగిరి భవనంలో ఆయన మాట్లాడుతూ... వర్షాలు, వరదలతో అశ్వారావుపేట మండలం పెద్దవాగు ప్రాజెక్టుకు గండి పడి సమీప గ్రామాలు జలమయం కావడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమతనతమై సహాయక చర్యలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా నిత్యం పర్యవేక్షించాలని కోరారు. ములకలపల్లి మండలంలో ముత్యాలమ్మ వాగు పొంగి పొర్లడంతో సుమారు 15 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని, తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని కోరారు. పినపాక మండలం పరిధిలోని పులుసుబొంత పెద్దవాగు ఉప్పొంగడంతో ఈ మండలంలోని సుమారు 60 ఎకరాల్లో పంట పొలాలు కోతకు గురై రైతులు నష్టపోయారని వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ టౌన్, జూలై 19 - ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం పంచా మృతాభిషేకం చేశారు. ఆలయ ఈవో రజినికుమారి ఆదేశాల మేరకు దేవస్థాన అర్చకులు మేళ తాళాలతో అమ్మవారి జన్మస్థానం వద్ద పూజలు చేశారు. అనంతరం పంచామృతాలు, పసుపు, కుంకు మ, గాజులు, హారతి సమర్పించిన అనం తరం దేవాలయంలో అమ్మ వారి మూల విరాట్‌కు పంచా మృతాలతో అభిషేకం చేశారు.




# సీనియర్ కాంగ్రెస్ నేత అయితా గంగాధర్‌ను పరామర్శించిన కొత్వాల

పాల్వంచ టౌన్, జూలై 19 - ప్రభాతవార్త:



ఇటీవల అస్వస్థతకు గురైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, అడ్వకేట్ అయితా గంగాధర్‌ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పరామర్శించారు. శుక్రవారం పాల్వంచలోని ఆయన నివాసానికి వెళ్లి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొత్వాలతో పాటు బరపటి వాసుదేవరావు, యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, గంగిరెడ్డి భువన సుందర్‌రెడ్డి, వై. వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారీ, పైడిపల్లి మహేష్, గండు భరత్, మసనం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

– జూలూరుపాడు ఎస్సై రాణాప్రతాప్



**జూలూరుపాడు, జూలై 19 - ప్రభాతవార్త:** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్ అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు, గ్రామ మాజీ సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు ఎడతెరిపి లేకుండా కురుసునతన్న వర్షాల కారణంగా అనేక వాగులు ఉదతంగా ప్రవహిస్తుండటంతో, రాబోయే మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాల సూచనలు ఉన్నందున, చెరువులు, కుంటలు తెగే అవకాశం ఉందని, మండల ప్రజలు లోతట్టు వరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, వంకల వైపు వెళ్లకుండా తగు సూచనలు చేయాలని అన్నారు. ముఖ్యంగా వరద ప్రభావం ఉన్న గ్రామాలు, వాగుల తీరంలో ఉన్న గ్రామాల సర్పంచ్‌లు ప్రరజా ప్రతినిధులు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులకు, పశువులు, మేకల కాపరులకు, చేపల వేటకు వెళేడ్ల వారికి వర్ష సూచనలు, చెరువు కట్టలు తెగే ప్రమాదాల గురించి తెలియజేయాలని అన్నారు. అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఎవరు ఇంటి నుంచి బయటికి రాకూడదని, వారికి సూచనలు చేస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని సూచించారు.

# విద్యార్ధులకు నోట్ పుస్తకాలు అందజేత

**లక్ష్మీదేవిపల్లి, జూలై 19 - ప్రభాతవార్త:** మండలంలోని ఉయ్యాలబాడవ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు అందించారు. హైదరాబాద్‌కు చెందిన బలుసు బుల్లిరాజు సౌజన్య దంపతుల ఆర్థిక సాయంతో గుగులోత్ రూప్లా అధ్యక్షతన ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కల్పన చౌదరి చొరవతో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ ప్రసాద్‌లు పాల్గొని చిన్నారులకు నోట్ బుక్స్, పెన్సిల్, ఎరేజర్, చెక్మార్, నోట్ బుక్ కవర్స్ అన్నింటినీ పంపిణీ చేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వారికి పాఠశాలకు కావాల్సిన సౌకర్యాల గురించి వినతి పత్రాన్ని అందించారు. పిల్లల ప్రగతిని తెలుగు పాఠ్యపుస్తకం, ఇంగ్లీష్ పాఠ్య పుస్తకంలో పాఠాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అతి త్వరలోనే పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు తమవంతు సహకారం అందిస్తామని అన్నారు. హెచ్ఎం, టీచర్లు బాలాజీ, భూక్యా కిషన్, కుంజా రాంబాబు, అజ్మీరా మోహన్ గొగ్గెల సుధీర్, ప్రవీణ్, అంగన్‌వాడీ టీచర్లు సుమతి, వంశీ, జోగారావు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎడతెరపిలేని వర్షాలతో చెరువులకు జలకళ

**- వైరా,కట్లేరులోకి వచ్చి చేరుతున్న వరదనీరు**

**-లోతట్టు ప్రాంతాలతో పాటు చెరువుల వద్ద అధికారుల పహారా**






*మధిర, జూలై19 ప్రభాతవార్త*

మధిర డివిజన్ పరిధిలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గడిచిన 48 గంటలుగా కురుస్తున్న వర్షాలతో చెరువులకు,కుంటలకు వరదనీరు పెద్దఎత్తున చేరుతుండడంతో జలకళను సంతరించుకోనున్నాయి. కృష్ణాబేసిన్ పరిధిలో విస్తారంగా వర్షాలు కురుస్తుండడంతో సరిహద్దు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వస్తున్న వరదనీరు మండల పరిధిలోని వాగులు,వంకలు పొంగిపొరుతుండడంతో వైరా ఏరు నిండుగా పారుతున్నది. వర్షాలు ఎడతెరపి లేకుండా కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలలోని ఇండ్లకు నీరు చేరడం, చెరువుల పరిధిలో ఉన్న ప్రాంతాలలో నీరు చేరే అవకాశం ఉండడంతో అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేసారు. మండల కేంద్రంలోని మధిర పెద్ద(అంబారుపేట) చెరువుకు నీరు చేరుతుండగా, వర్షం మరో రెండురోజుల పాటు కురిసే అవకాశం ఉన్న నేపధ్యంలో ఈచెరువుతో పాటు మండల పరిధిలోని మిగిలిన పెద్దచెరువులు కుంటలు పూర్తిస్థాయి సామర్ధ్యపు నీటితో నిండిపోయి అలుగులు పోసే అవకాశం ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు. వాతావరణ శాఖ సూచనలతో ఈఏడాది సానుకూల వాతావరణంతో నైరుతీ రుతుపవణాలు విస్తరించడం తద్వారా కురుస్తున్న వర్షాలతో రైతాంగం పంటల సాగును విస్తృతం చేసారు. ఖరీప్ పంటలకు సంబందించి సాగునీటి అవసరాలకు ఇబ్బందులు లేకుండా పోవడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నది.

**అధికారుల అప్రమత్తం :** ఇదిలా ఉండగా రెండురోజులకు పైగా కురుస్తున్న వర్షాలతో వైరా రిజర్వాయర్‌లో నీరు చేరుతుండడం పూర్తిస్థాయి సామర్ధ్యానికి చేరితే నీటిని వైరా ఏటిలోకి వదిలే పరిస్థితి ఉన్ననేపధ్యంలో వైరాఏరులో మరో వర్షం కురిస్తే ఎన్నోరోజుల తర్వాత నీటి ప్రవాహం కనిపించనున్నది. ఇప్పటికే గ్రామాల మీదుగా వరదనీరు పెద్దఎత్తున వచ్చి చేరుతుండడంతో వైరానది,కట్లేరు నదుల్లో కొంత మేర నీరు ప్రవహిస్తున్నది. ప్రధానంగా డివిజన్‌లోని పెద్ద చెరువులు పూర్తిస్థాయి సామర్ధ్యంతో నిండి అలుగులు పారుతుండడంతో చెరువుల వద్ద ప్రత్యేకించి మాటూరు గ్రామంలోని వాగు, కృష్టాపురం-సిరిపురం మధ్య ఉన్న వాగు వద్ద మధిర తహశీల్దార్ వెంకటేశ్వర్లు సిఐ డి.మధు,మధిర పట్టణ,రూరల్ ఎస్ఐలు ఎన్.సంధ్య, లక్ష్మీభార్గవిలు రెవెన్యూ,పోలీస్, ఇరిగేషన్ సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. బలహీనమైన చెరువు కట్టలు లేకపోవడం ఒకింత ఇబ్బందులకు ఆస్కారం లేకపోగా ముందస్తు చర్యలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఎటువంటి నష్టం జరిగినట్లు సమాచారం లేదని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరుతున్నారు. ఇదిలా ఉండగా, వాతావరణ పరిస్థితుల ప్రభావంతో సీజనల్ వ్యాధులు ప్రభలేఅవకాశం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని మధిర ప్రభుత్వ సిహెచ్‌సి(వందపడకలు) సూపరింటెండెంట్ పల్లపురవికుమార్ కోరారు. అనారోగ్యపరిస్థితులు గుర్తిస్తే తక్షణమే ప్రభుత్వ వైద్యశాలలను సంప్రదించి పరిక్షలను చేయించుకోవాలని తెలిపారు.




## బదిలీ ఎపిపికి ఘనంగా వీడ్కోలు

*మధిర,జూలై19ప్రభాతవార్త*



మధిర ప్రిన్సిపల్‌జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఏపిపిగా విధులు నిర్వహిస్తూ కొత్తగూడెం కోర్టుకు బదిలీ అయిన జి.నాగలక్ష్మికి మధిర బార్ ఆసోసియేషన్ ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు.బార్ అధ్యక్షుడు బోజెడ్లపుల్లారావు ఆధ్వర్యంలో కోర్టు హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన జడ్జి టి.కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ తొమ్మిది ఏళ్ళకాలంగా కోర్టులో ఏపిపిగా పనిచేస్తూ న్యాయవాదులు,కోర్టు సిబ్బందితో సమన్వయంతో ఉంటూ విధులను నిర్వహించడం అభినందనీయమన్నారు. బార్‌లోని న్యాయవాదులందరూ ఆత్మీయంగా వీడ్కోలు పలకడం విధినిర్వహణలో ఏపిపిగా తనకు దక్కిన గౌరవమన్నారు. కొత్తగా వచ్చే ఉద్యోగులు ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలని కోరారు. ఏపిపి నాగలక్ష్మి మాట్లాడుతూ న్యాయవాదులు,న్యాయమూర్తులు సహకారంతోనే తాను తన ఉద్యోగబాద్యతలను నిర్వహించగలిగానని,తనకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏపిపి జున్నుభద్రయ్య, సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డివెంకటేశ్వరరావు, వాసంశెట్టికోటేశ్వరరావు,సి.గోపాల్,దేవరపల్లిసుబ్రహ్మణ్యం,కట్టాపూర్ణచంద ర్‌రావు,కావూరిరమేష్,బైరవభట్లశ్రీనివాసరావు,పల్లపోతులకృష్ణారావులతో పాటు పలువురు న్యాయవాదులు,కోర్టు సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు డైరీల పంపిణీ

*మధిరరూరల్, జూలై 19, ప్రభాతవార్త:*




మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాలకు నూతనంగా ఉద్యోగోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, షేక్.ఇబ్రహీం, లావుడ్యా రవికుమార్, బాణోతు రాందాస్‌ల సౌజన్యంతో విద్యార్థులకు రూ.పదివేల విలువైన డైరీలను ఎంఈవో వై.ప్రభాకర్‌రావు చేతులమీదుగా పంపిణీ చేశారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయనమాట్లాడుతూ డైరీని విద్యార్థి తన జీవితంలో ఒక భాగంగా అనుసరిస్తూ విద్యాభివృద్ధికి కృషిచేయాలని సూచించారు. అంతేకాక పాఠశాలలో విద్యార్థి ఏంనేర్చుకున్నాడు, ఇంటి వద్ద చేయవల్సిన పని వివరాలను తల్లిదండ్రులకు తెలియజేయడమే కాకుండా ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టులకు సమాన ప్రాముఖ్యతనిస్తూ పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. మధిర మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డైరీలు అందించిన మొదటి పాఠశాలగా మాటూరు ఉన్నత పాఠశాల నిచిలిందని, దీనికి కృషిచేసిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి, ఉపాధ్యాయులు దీవి సాయికృష్ణమాచార్యులు, కొలగాని ప్రసాదరావు, సంక్రాంతి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, మేడేపల్లి శ్రీనివాసరావు, రెంటపల్లి భాగ్యశ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, షేక్.ఇబ్రహీం, లావుడ్యా రవికుమార్, బాణోతు రాందాస్ పాల్గొన్నారు.

## భవిష్యత్‌ను మార్చే బలమైన ఆయుధం విద్య

*మధిరరూరల్, జూలై 19, ప్రభాతవార్త:*



భవిష్యత్‌ను మార్చే బలమైన ఆయుధం విద్యేనని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రాయపట్నం యూపీఎస్ పాఠశాల విద్యార్థులకు గంటా సరోజిని, సత్యం జ్ఞాపకార్థం వారి కుమార్తె గంటా రజిని, అల్లుడు రామానంద్ రూ.50వేల విలువైన నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను శుక్రవారం ఎంఈవో చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మానవ జీవితాలను, వారి భవిష్యత్‌ను మార్చే బలమైన ఆయుధం విద్య అని పేర్కొన్నారు. ఆ విద్య విద్యార్థులందరూ నేర్చుకుని మంచి పౌరులుగా జీవించాలని గత పది సంవత్సరాల నుంచి గంటా సరోజిని, సత్యం జ్ఞాపకార్థం కుమార్తె గంటా రజిని, అల్లుడు రామానంద్ అందరి విద్యార్థులకు ప్రతి ఒక్కరికి 12నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు అభినందనీయంగా పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి రాయపట్నం వచ్చి ప్రతి సంవత్సరం విద్యార్థులందరికి నోట్‌పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు ఇవ్వడం వారికి విద్యార్థులపై, రాయపట్నం గ్రామంపై ఉన్న ప్రేమేనన్నారు. అనంతరం దాతలు రజిని, రామానంద్‌లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కృష్ణవేణి, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు విజయ, విశ్వనాథం, మహేందర్ పాల్గొన్నారు.

## శాకాంబరిదేవిగా అమ్మవారి అలంకరణ

*మధిరరూరల్, జూలై 19, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో వేంచేసి ఉన్న అంకమ్మ అమ్మవారి దేవాలయంలో శుక్రవారం శాకాంబరి ఉత్సవాలను అర్చకుడు శివయ్య శాస్త్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంకమ్మ అమ్మవారిని కూరగాయలతో అలంకరించి శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమిప్పించారు. ఈ సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ సెక్రటరీ గడ్డం రమేష్ దంపతులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్ఐ మధుబాబు**



*బోనకల్, జులై 19, ప్రభాతవార్త*

ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తు రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉందని, కావున కాలినడక, వాహనాలతో రోడ్డు దాటేపుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ మధుబాబు హెచ్చరించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావదనదని, పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి పోలీసు శాఖ తరుపున 24/7 అందుబాటులో ఉంటామని, ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100కి ఫోను చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలు పొందాలని కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలకు సహకరించాలని కోరారు.

## కుక్కల స్వైర విహారం

*బోనకల్, జులై 19, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ప్రతివీధిలో ప్రధాన రహదారులపైన వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయి. గ్రామంలో కుక్కలు ఎక్కువగా ఉన్నట్టు గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కుక్కల వలన పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఒంటరిగా వెళ్లాలంటే భయపడుతున్నారు. ఈ కుక్కల ద్విచక్ర వాహనంపై వెళ్లే వారిని వెంబడిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవు తున్నాయి. కుక్కల నియంత్రణ విషయంలో మండలాధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*మధిరరూరల్, జూలై 19, ప్రభాతవార్త:*

ప్రస్తుతం కొనసాగుతున్న తుఫాన్ కారణంగా వరద ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా మండల పరిధిలోని చిలుకూరు గ్రామం వద్ద కట్టలేరు నది ప్రవాహ పరిస్థితిని శుక్రవారం మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు, పశువుల కాపరులతో సమావేశమై భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు నిడమానూరి వంశీకృష్ణ, రావిరాల సత్యనారాయణ, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



**కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలదేనా ఈ పాపం ?**

**రాష్ట్ర విభజన నిబంధనలకు నిప్పు పెట్టారు**

**పెదవాగు పునాదులకు ఎసరు తెచ్చారు**

**"జిఆర్ఎంబి" అప్పగించాక ఇరిగేషన్ మరమ్మతులు ఎలా చేసింది**

**రూ.1.20 కోట్లు తెలంగాణా సర్కార్ ఖర్చు చేయడం చట్టబద్దమేనా**

**రిజర్వాయర్ సామర్థ్యాన్ని ఆక్రమణలు చంపేస్తున్నాయని అనేక ఫిర్యాదులు**

**అయినా జలవనరుల శాఖ ఎందుకు పట్టించుకోలేదు**

**16వేల ఎకరాలు సాగయ్యేదెలా**

**నీటిపారుదల ఇంజనీర్లూ నిందలు మోస్తున్నారు**

**మూడవ గేటు తెరుచుకుండా లేదా**

# అన్నం గిన్నెకి చిల్లుపడింది







**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

వేలాది కుటుంబాల ఆకలి తీర్చిన అన్నంగిన్నెకి చిల్లులు పడ్డాయి. నిలువెల్లా "సొట్టలతో" నిర్వీర్యమైపోయిన ఆ అక్షయ పాత్ర అంతర్ధానమైన దౌర్భాగ్యాన్ని తలచుకుంటేనే 16వేల ఎకరాలను సాగు చేసిన నగటు రైతు కుటుంబాల కంటనీరు పెల్లుబుకుతున్నది. అంతా ఐపోయింది. ప్రకృతి ప్రకోపమో..మానవ తప్పిదమో..ఏదైనా గానీ "అశ్వారావుపేట-కుక్కునూరు-వేలేరుపాడు మండలాలు గోమాతను కొలిచినంత పవిత్రంగా మమకారం పెంచుకున్న పెదవాగు ప్రాజెక్ట్" గురువారం రాత్రి ఛిద్రమైంది. ఇది వినడానికే ఈ ప్రాంత ప్రజలు ఇష్టపడట్లేదు. నిజం కాకుండా ఉంటే ఎంతబావుణ్ణుంటూ రోధిస్తున్నారంతా. దివంగత డైనమిక్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, ఆ నాటి కాంగ్రెస్ ప్రముఖులు పెదప్రోలు.నాగేంద్రరావుల ఉమ్మడి ఆకాంక్ష మేరకు, ప్రజలెవరూ అడగకపోయినా.,సాగునీర ందించి పేద కడుపునింపాలనే సదాశయంతో జలగం ఈ ప్రాజెక్టుని 1970 దశకంలో నిర్మించారు. పైన పేర్కొన్న మూడు మండలాల్లోని 16వేల ఎకరాలను సస్యశ్యామలం చేస్తూ 2014 దాకా నిజంగా అక్షయపాత్రగానే నిలిచింది రిజర్వాయర్. రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏర్పడిన అనేక సమస్యలు ఈ మహత్తల్లికి కష్టాలు తెచ్చిపెట్టాయి. తెలంగాణా భూభాగంలో కేవలం 2600, ఆంధ్రాలో 13వేలు వెరసి 15వేల600 ఎకరాలకు దీనికింద పారుదల ఉండటంతో ఇది శాపంగా మారింది. 85శాతం ఏపిలోనూ కేవలం 15శాతం ఆయకట్టు తెలంగాణాలోనిది కావడం మూలంగా అంతర్రాష్ట్ర సమస్యలు ఉత్పన్నమై, డ్యాం నిర్వహణ-కాలువల మైంటెనెన్స్-తీవ్ర సిబ్బంది కొరత ఇలా అన్నీ కలిసి ప్రాజెక్ట్‌ని సర్వనాశనం చేశాయి. చివరికి గురువారం రాత్రి ఆనకట్ట లేచిపోయింది. క్రస్ట్ గేట్ల పక్కనే 500 మీటర్లకు పైగా గండి పడి రిజర్వాయర్ చుక్కలేకుండా అన్‌లోడ్ అయిపోయింది. అంతేకాదు బండ్ యావత్తూ పూడ్చలేని డ్యామేజ్‌తో కొట్టుకుపోయి అదేదో నదీ గర్భాల్లో కలిసిపోయి పైకి తేలిన కట్టడాల మాదిరిగా పరిస్థితి తయారయింది. ఇది పెనువిపత్తు. ఇందుకు దారితీసిన అనేక అంశాలను మనమిప్పుడు తప్పకుండా ప్రస్తావించి తీరాలి.

**ఈ పాపం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలది కాదా ?**

రాష్ట్ర విభజన తరువాత ఈ పెదవాగు ప్రాజెక్ట్ నిర్వహణ విషయంలో ఏం జరిగిందో తప్పకుండా తెలుసుకోవాలి. బైఫెరికేషన్ ఏక్ట్‌లోని11వ షెడ్యూల్ సెక్షన్-85(7) ప్రకారం ఇరురాష్ట్రాల మధ్యన నదీజలాల పంపకాల తగవుల పరిష్కారానికి అనేక మార్గాలు చూపారు. అందులో ప్రధానంగా "గోదావరి బేసిన్" ప్రాతిపదికగా నిర్మించిన "పెదవాగు ప్రాజెక్ట్" ఇరు రాష్ట్రాల అవసరాలు తీర్చేదిగా ఉండటం, అందునా 80శాతానికి పైగా ఆంధ్రాకే ఇది ఉపయుక్తం కావడం వంటి కారణంతో దీని నిర్వహణ (ఆపరేషన్అండ్‌మైంటెనెన్స్) బాధ్యతని "గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్(జిఆర్ఎంబి) కి అప్పగించాలని ఇరు రాష్ట్రాలూ నిర్ణయానికి వచ్చాయి. ఈ బోర్డుకి కేంద్ర జలవనరుల శాఖా మంత్రి ఛైర్మెన్‌గానూ.,రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ సభ్యులుగానూ ఉంటారు. 2014లో రాష్ట్రం విడిపోగా 2022 దాకా అనేక సమావేశాలు-అభ్యంతరాలు-సూచనలు- ఇలా కాలయాపన జరిగింది. తొలుత 11.10.2019 న ఈ బోర్డు సమావేశమైంది. గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ తరపున జె.చంద్రశేఖర్‌అయ్యర్, తెలంగాణా ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాజ్‌కుమార్, ఏపి జలవనరుల కార్యదర్శి జె.శ్యామలరావులు ఇందులో పాల్గొని చర్చించారు. ఆ తరువాత చివరిగా 24.01.2022న ఇరు రాష్ట్రాల ఏకాభిప్రాయం ద్వారా ఒక్క "పెదవాగు ప్రాజెక్ట్‌ని మాత్రమే" కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలో పనిచేసే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్ కి లాంఛనంగా అప్పగించారు. పెదవాగు నిర్వహణకు బోర్డ్ వద్ద సిబ్బంది లేనందున ఇరు రాష్ట్రాలూ డిప్యుటేషన్ పద్ధతిలో స్టాఫ్ సమకూర్చాలని, అంతే కాకుండా దీనికయ్యే నిర్వహణ ఖర్చుల్లో ఎంతైతే అంత తెలంగాణా 15శాతం అలానే ఆంధ్రప్రదేశ్ మిగిలిన 85శాతం నిధులు సమకూర్చాలని (ఎందుకంటే తెలంగాణాలో కేవలం 2600 ఎకరాలకే ఈ ప్రాజెక్ట్ నుంచి సాగునీరు అందుతుంది కనుక), ఇందుకోసం కొంత బడ్జెట్‌ని "సీడ్‌క్యాపిటల్" కింద డిపాజిట్ చేయాలని కూడా జిఆర్ఎంబి సమక్షంలో అంగీకరించారు. దీని ప్రకారం 2022 నుంచీ రిజర్వాయర్ నిర్వహణ పూర్తిగా జిఆర్ఎంబి పరిధిలోకే వెళ్ళినప్పుడు ఇంతవరకూ దీన్ని ఎందుకు పట్టించుకోలేదు. పేరుకే 16వేల ఎకరాల సాగు తప్ప, గడచిన 15ఏళ్ళుగా కాలువలేవీ సక్రమంగా లేవు. లోతట్టులో ఆక్రమణల సాగు మితిమీరిందని, పూడికతో రిజర్వాయర్ కుచించుకు పోతూ నిల్వ సామర్థ్యం పోగొట్టుకుంటున్నదని, ఎప్పుడో నిర్మించిన కట్టడపు కాంక్రీట్ పోర్షన్స్ ని పరీక్షించాలని ఆయకట్టు రైతులు ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా.,ఈ విషయాన్ని వారు జిఆర్ఎంబి కి నివేదించారా లేదా నివేదిస్తే ఎందుకు చర్యలు తీసుకుని సరిదిద్దలేదు అనే ప్రశ్నలకు ఇప్పుడు సమాధానం కావాలి. ఇంకో ముఖ్య విషయం ఇక్కడుంది. దీన్ని అందరూ గమనించాలి. ఆరేడు మాసాల క్రితం రూ.1.20కోట్ల ఖర్చుతో క్రస్ట్‌గేట్ల మరమ్మతులు చేశారు. స్థానిక ఇరిగేషన్ అధికారులే దీన్ని ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది. నిజానికి ఈ ప్రాజెక్ట్ నిర్వహణని పూర్తిగా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు చేతిలో పెట్టాక.,మళ్ళీ కేవలం తెలంగాణా ఖజానా నుంచే ఇంత డబ్బు ఎలా ఖర్చు చేస్తారు ? ఆంధ్ర వాటా కూడా కలవాలనేది నిబంధన కదా. అసలు వాళ్ళని డబ్బులు ఇమ్మని ఎందుకు అడగలేదు ? ఇది చట్టవిరుద్ధం కాదా. ఇందులో స్థానిక ఇరిగేషన్ కి ఇంత ఇంట్రస్ట్ ఏమిటో తెలియాలి. పైగా ఈ మరమ్మతులన్నీ నాసిరకమని ప్రస్తుత జలప్రళయం రుజువు చేసింది. మూడవ గేట్‌ని లేపాల్సిన మోటారు అసలు పనిచేయలేదనే ఆరోపణలు ఇంజనీర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ లోతైన అనేక విషయాలపై ప్రభాతవార్త వరుస కథనాలను అందించనున్నది. కాగా చివరిగా ఓ మాట. కేవలం ఇందువల్లనే పెదవాగు ప్రాజెక్ట్ తుడుచిపెట్టుకుపోయిందని అనడం కూడా చాలా తప్పు. నిజంగా పైన పేర్కొన్న నిబంధనలన్నీ అధికారులు విధిగా పాటించినా.,జల విలయం విరుచుకు పడ్డప్పుడు విపత్తు తప్పదు. ఇది "క్లౌడ్ బరస్ట్" అని కూడా అంటున్నారు. కాకపోతే ఇలాంటి విషాదకర సంఘటనలప్పుడు విమర్శలూ ఆరోపణలూ సహజమే.

## కార్పోరేట్ సంస్థలకు ధీటుగా సర్కార్ సంస్థలను తీర్చిదిద్దుదాం





**- విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి**

**- శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, జూలై 19 - ప్రభాతవార్త:**

విద్య, వైద్యశాలలు అభివృద్ధి, సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. కొత్తగూడెం పట్టణం రామవరం 11వ వార్డు పరిధిలోని నేతాజీ ఉన్నత పాఠశాలలో రూ.13.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణ పనులకు శుక్రవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శంకుస్థాపన సభల్లో ఆయన మాట్లాడుతూ... పూర్తిగా ఏజెన్సీ ప్రాంతంగా ఉన్న కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ విద్యా సంస్థలు, సౌకర్యాలు లేమిలో కొట్టు మిట్టాడుతున్నాయని, సౌకర్యాల కొరత, పురాతన భవనాలతో విద్య, సిబ్బంది, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, డ్రాపవుట్ల సంఖ్య ప్రతీ ఏడాది పెరుగుతుండటం వల్ల ప్రభుత్వ విద్యా సంస్థలు మూసివేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ పరిస్థితిలో విద్యాలయాలను కార్పోరేట్‌కు ధీటుగా తీర్చిదిద్ది ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే లక్ష్యంతో సంబంధిత ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుంచి నిధులు సమకూర్చేందుకు అదే విధంగా ప్రభుత్వ వైద్యశాలలను సైతం అదే స్థాయిలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లోని నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ విద్యా సంస్థలను ఆదరించాలని కోరారు. కౌన్సిలర్ భూక్యా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, మున్సిపల్ ఛైర్‌పర్సన్‌కాపు సీతాలక్ష్మీ, కమిషనర్ శేషాంజన్ స్వామి, ఎంఈవో జుంకీలాల్, నోడల్ ఆఫీసర్ ప్రభుదయాళ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పట్టణ సీఐ సంజీవరావు**



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ వస్తుందని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం పట్టణ సీ.ఐ సంజీవరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. గోదావరి వద్ద అందాలను చూడడానికి యువకులు వస్తూ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు, అదేవిధంగా బ్రిడ్జిపై కూడా ఫోటోలు దిగుతూ విన్యాసాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అటువంటి వారు హద్దుల్లో ఉండడం మంచిదని అన్నారు. బ్రిడ్జిపై సెల్ఫీల మోజులోపడి వర్షం కారణంగా కాలు జారడం వంటివి జరిగి జరగరాని ప్రమాదం జరిగే అవకాశం ఉందని, కావున యువకులు పలు జాగ్రత్తలు పాటించాలని, జాలర్లు, ఇతర యువకులు చేపలు పట్టేందుకు గోదావరి వద్దకు వస్తున్నారని, గోదావరి ఏ సమయంలో ఎంత నీటిమట్టం పెరుగుతుందో అంచనా వేయలేక ప్రమాదాల భారిన పడే అవకాశం లేకపోలేదని, కావున గోదావరి వద్దకు వెళ్లవద్దని సూచించారు. గోదావరి వరదల దృష్ట్యా ప్రమాద ప్రదేశాలలో నిషేధ ఆజ్ఞలు పెడుతున్నామని పేర్కొన్నారు. హద్దులు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. యువకులపై, చిన్న పిల్లలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, సరదాలకు ఇది సమయం కాదని సూచించారు. ఏమైనా అపాయం ఏర్పడితే వెంటనే 100కు గాను, 8712682105, 8712682160ను సంప్రదించాలని కోరారు.

# కాంగ్రెస్ రైతు పక్షపాత ప్రభుత్వం

### జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దుర్గాప్రసాద్

### రైతు సంబరాల్లో పలు చోట్ల హాజరు



కార్పొరేషన్, జులై 19, (ప్రభాతవార్త): కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కళ్లల్లో ఆనందం నింపాలన్నదే తెలంగాణ ప్రభుత్వలక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. రైతు సంబరాల్లో భాగంగా గురువారం ఆయన ఖమ్మం మార్కెట్‌లో దిగుమతిశాఖ అధ్యక్షులు దిరిశాల చిన వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రఘునాథపాలెం మండలం శివాయిగూడెంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యబాలాజీ నాయక్ ఆధ్వర్యంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావెద్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటి ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అన్నదాతల్లో ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమకావడం తెలంగాణ రైతన్న చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించాల్సిన రోజని రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపిన రేవంత్‌రెడ్డి ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచి అభివృద్ది పథంలో నడిపియాలని రైతులందరు ఆశీర్వదించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడూ మాపై నమ్మకంతో అధికార పీఠాన్ని ఇచ్చిన యావత్ తెలంగాణ రాష్ట్ర రైతన్న రుణం తీర్చుకునే శుభతరుణం ఈ రోజని ఆనంద వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శివాయిగూడెం కాంగ్రెస్ కమిటి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ ఎఎంసి చైర్మన్ మానుకొండ రాధకిషోర్, కార్పొరేటర్ మలీదు, జగన్, కొప్పెర ఉపేందర్, గుత్తా వెంకటేశ్వరరావు, సాదే శంకర్, తల్లాడ రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## ప్రజలందరూ ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

కార్పొరేషన్, జులై 19, (ప్రభాతవార్త):



నగరంలో కమీషనర్, అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది మెప్మా టిఎంసి సుజాత, సిబ్బందితో కలిసి డ్రైడే ఫ్రైడే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రజలందరూ తమ ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ దోమలు గుడ్లు పెట్టి దోమలు ఎక్కువగా వచ్చి డెంగ్యూ లాంటి జ్వరాలు వస్తాయని అందువల్ల తమ పరిసరాల్లో ప్లాస్టిక్ డబ్బాలు, ప్లాస్టిక్ బ్యాగులు, రోడ్లు, మూతలు, ముంతలు, పాడైపోయిన గిన్నెలు, కుండలు, కూలర్లు, పైపులు, టైర్లు ఇంటి పై కప్పు మీద నీరు నిల్వకుండా చూసుకోవాలని చెప్పడం జరిగింది. సాధ్యమైనంత వరకు ఎవరు ఇంటిలో వాళ్ళ జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దోమలు రాకుండా చూసుకోవచ్చని డెంగ్యూ దోమలు మన ప్రాంగణంలో మంచినీళ్ల ఉన్న చోట గుడ్లు పెడతాయి అందువల్ల నీరు నిలవకుండా జాగ్రత్తలు చేపట్టాలని చెప్పడం జరిగింది. ఈ దోమలు పగటి పూట ఎక్కువగా కుడతాయని అందువల్ల జాగ్రత్తలు పాటించాలని ప్రజలందరికి వివరిస్తూ డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.




# యస్‌బిఐటిలో డిప్లొమా ఓరియంటేషన్ ప్రోగ్రామ్

ఖమ్మం విద్యావిభాగం, జులై 19, (ప్రభాతవార్త): విద్యార్థులు విద్యతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణను అలవరుచుకోవాలని యస్‌బిఐటి కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక కళాశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమంలో కృష్ణ ప్రసంగిస్తూ విద్య ద్వారా విలువ పెరుగుతుందని, క్రమశిక్షణ ద్వారా గౌరవం పెరుగుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. నూతనంగా తమ కళాశాలలో అడ్మిషన పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఆహ్వానం పలికి వారికి అభినందనలు తెలియజేశారు. అటానమస్ న్యాక్ ఏప్లస్ గ్రేడ్ ఉన్న కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు తగిన రీతిలో ట్రైనింగ్, ప్లేస్మెంట్స్ అందించటం తమ బాధ్యతగా భావిస్తున్నామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రి తెలిపారు. ర్యాగింగ్ ఫ్రీ కళాశాలగా జిల్లాలోనే అగ్రగామిగా ఉన్న తమ కళాశాల సదుపాయాలో ప్రమాణాలలో ప్లేస్మెంట్లో డిప్లొమా విద్యార్థులకు ప్రత్యేక కార్యచరణను అవలంబిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డా.జి.రాజ్‌కుమార్ తెలిపారు. మూడు సంవత్సరాల డిప్లొమా అనంతరం మరే ఇతర డిగ్రీకు లేనన్ని ఉపాధి అవకాశాలు ఉన్నాయని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.కె.అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా.ఎ.వి.వి.శివప్రసాద్, జి.ప్రవీణ్‌కుమార్, డా.జె.రవీం ద్రబాబు, డా.యస్.శ్రీనివాసరావు, డిప్లొమా ఇంచార్జ్ జహీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాకు 3.5లక్షల నోట్లతో అలంకరణ



ఖమ్మం కల్చరల్, జులై 19, (ప్రభాతవార్త): ఖమ్మం గాంధీచౌక్ శ్రీ వర ప్రదాత షిర్డీసాయి మందిరంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న గురు పౌర్ణమి వేడుకలలో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీసాయినాథునికి కనకాభిషేకం, బాబాకు 3.5లక్షల నోట్లతో అలంకరణ చేశారు. సాయంకాలం వరప్రదాత షిర్డి సాయిమందిర్ కోలాట బృందం వారి కోలాటముతో మేళతాళములతో విద్యుత్కాంత దీపాలతో అశేష భక్తజన సందోహంతో దీక్షా స్వాముల నగర సంకీర్తనలతో నృత్యములతో వైభవోపేతంగా బాబా వారి మందిరం నుండి గాంధీచౌక్, రైల్వేగేట్, కమాన్‌బజార్, కస్బాబజార్, పాత మున్సిపాలిటి, పిఎస్ఆర్ రోడ్ ప్రాంతాల్లో స్వామి వారి ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మందిర చైర్మనన వేములపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు, పొట్టి ప్రసాద్, కాకరపర్తి సూరి, భజన నాగేశ్వరరావు అనేకమంది సాయినాథుని భక్తులు, సభ్యులు పాల్గొన్నారు.

## మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అక్షరాల తోవ కథా, కవితా కార్యశాల



ఖమ్మం కల్చరల్, జులై 19, (ప్రభాతవార్త): అక్షరాల తోవ సాహితి సంస్థ వారి ఆధ్వ ర్యంలో ఖమ్మంలోని మోమినాన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రచనలు చేయడం ఎలా అనే అంశంపై కథ, కవిత కార్యశా లను శుక్రవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అక్షరాలతోవ నిర్వాహకులు నామ పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ పాల్గొని కథా రచనలో వస్తువు సేకరణ, కథనం, మలుపు, ముగి ంపు ఎలా ఉండాలి ఎలా రాయాలి అనే అంశాలపైన విద్యార్థులకు కథల ద్వారా అవగాహన కల్పించారు. వారి ద్వారా చిన్న చిన్న కథలు చెప్పించగలిగారు. తొలుత బాలసాహితివేత్త పాఠశాల ఉపాధ్యాయుడు సయ్యద్ షఫీ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడారు. అక్షరాలతోవ తమ పాఠశాలలో కార్యశాల నిర్వహించడం సంతోషదాయకమన్నారు. తెలుగు భాష మీద మమకారం పెంచుతూ సాహిత్యం పట్ల అభిమానం పెంచాలనుకోవటం దానిపై ఈ సంస్థ చేస్తున్న కృషికి అభినందనలు తెలిపారు. అధ్యయనం, పరిశీలన పెంచు కుని రానున్న రోజుల్లో విద్యార్థులు గొప్ప సాహితివేత్తలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బాల బాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మున్నేరు ప్రాంతాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

కార్పొరేషన్, జులై 19, (ప్రభాతవార్త):



నగరంలో అధిక వర్షాలు కురుస్తున్నందున ఖమ్మం మున్నేరు పరివాహక మునక ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించటం జరిగింది. మున్నేరు మునక ప్రాంతాలు పరిశీలించి వాటర్ వచ్చినప్పుడు ఏఏ ప్రాంతాలు మునుగుతాయో అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటర్ లెవల్‌ను ఎక్కడ చూస్తారు మొదటి ప్రమాద హెచ్చరిక రెండో ప్రమాద హెచ్చరిక, మూడో ప్రమాద హెచ్చరిక ఎప్పుడు జారీ చేస్తారనేది అడిగి తెలుసుకోవడం జరిగింది. వాటర్ లెవల్‌ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ తన దృష్టికి తీసుకురావాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది. ఒక వేళ మున్నేరు పరివాహక ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు వచ్చిన యెడల ఆ ప్రాంత వాసులు ఉండటానికి వసతి గృహాలను పరిశీలించటం జరిగింది.




## రామంగుండం ఏరియా ఓసీపీ-2 ప్రమాదానికి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**-మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ కృష్ణంరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



సింగరేణి సంస్థ రామంగుండం ఏరియా ఓసీపీ-2 ప్రమాదానికి యాజమాన్యమే పూర్తిబాధ్యత వహించాలని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు అన్నారు. ఆయన శుక్రవారం పీవీకాలనీలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే యాజమాన్యం కార్మికులపై భారంమోపుతూ తీవ్రమైన ఒత్తిడి చేస్తుందన్నారు. మానసిక ఒత్తిడి, షిప్టు మార్పులవల్లనే కార్మికులు ఆవేదనకు గురవుతూ ప్రమాదాల భారిన పడుతున్నారన్నారు. మణుగూరు ఏరియాలో కూడా ఇటువంటి చర్యలనే యాజమాన్యం అవలంభిస్తుందన్నారు. అనారోగ్య సమస్యలతో ఉన్న కార్మికులపై ఏమాత్రం కనికరం లేకుండా షిఫ్టుల్లో మార్పులకు పాల్పడుతుందన్నారు. రామగుండం ఏరియాలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతిచెందడం షిఫ్టు మార్పులో భాగమేనన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం ఇటువంటి ఆలోచనలు, చర్యలు విరమించుకోవాలని లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ప్రమాదా నికి కారకులైన అధికారులపై తగుచర్యలు తీసుకోవాలని, ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలవారికి తక్షణమే ఉద్యోగం కల్పించాలని అన్నారు. బాదితులకు రూ.కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అందజేయాలని డిమాండ్ చేశారు. బ్రాంచి నాయకులు గట్టయ్య యాదవ్, ఎస్.రాములు, బుర్రా వెంకటేశ్వర్లు, సంతోష్, చరణ్ పాల్గొన్నారు.

## పీవీకాలనీరోడ్డులో చెట్లను కాపాడాలి

**-మణుగూరు తహశీల్దార్‌కు కర్నె బాబూరావు వినతి**


*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



మణుగూరు మండల కేంద్రంలోని పీవీకాలనీరోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను కాపాడాలని కోరుతూ శుక్రవారం సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు స్థానిక తహశీల్దార్ వి.రాఘవరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కొందరు పీవీకాలనీరోడ్డులో ఉన్న పెద్ద వృక్షాలను మూఢనమ్మకాల పేరుతో నరికివేస్తున్నారని, పర్యావరన పరిరక్షణలో మణుగూరు ఏరియా సింగరేణి అధికారులు 1978లో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పీవీకాలనీ కూనవరం రైల్వేగేటు వరకు ప్రధానరహదారికి ఇరువైపులా నిద్రమాను మొక్కలు నాటితే పెద్ద వృక్షాలుగా పెరిగాయన్నారు. కొందరు నీడనిస్తున్న మహావృక్షాలను ఇంటి ముందు ఉన్నవి అనే నెపంతో నరికివేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఆవును రక్షించిన ఫైర్ అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



పట్టణంలోని కట్టువాగు వరదలో చిక్కుకున్న ఆవును విషయం తెలిసిన వెంటనే మణుగూరు ఫైర్ అధికారుల ఆధ్వర్యంలో శుక్రవారం సిబ్బంది రక్షించా రు. తొలుత ఆవు కట్టు వాగులో చిక్కుకున్న విషయాన్ని స్థానిక బీజేపీ నాయకులు లింగంపల్లి రమేష్ ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో వారు వెంటనే స్పందించి ఆవును రక్షించ డంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్డదిడ్డమైన హామీలు

**- ఇచ్చిన 13హామీలు అమలయ్యే వరకు వదిలిపెట్టం**

**- ప్రజలు రేవంత్‌రెడ్డికి నోటీసులు ఇచ్చేరోజులు వచ్చాయి**

**- దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలి**

**- మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



నోటికి వచ్చినట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో అనేక అడ్డదిడ్డమైన హామీలిచ్చిందని, 13 హామీలు అమలు అయ్యేవరకు వదిలిపెట్టకుండా నిలదీస్తామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని తెలంగాణభవన్ బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అప్పుడే ఆరు గ్యారెంటీలు అమలుచేసినట్లు కాంగ్రెస్‌ప్రభుత్వం డ్రామాలు చేస్తుందని అందులో ఉన్న 13హామీలు అమలుచేయాలన్నారు. ఉద్దెర హామీలు ఇస్తుంద్రని, ధైర్యముంటే నగదుబదిలీ హామీలు నిలబెట్టుకోవాలన్నారు. ఖాతాలు పెట్టి హామీలు అమలుచేస్తున్నారని, ఇప్పటికే ఆర్టీసీ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. ఇచ్చిన హామీలను ఎగనామం పెట్టేందుకు ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. కండీషన్ లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. ఇచ్చినమాట ప్రకారం పెండ్లిళ్లకు బంగారం, రైతు భరోసా, విద్యార్థులకు మోటార్‌సైకిళ్లు ఇవ్వాలన్నాలన్నారు. వృద్ధురాలుకు పెన్షన్ కోసం రికవరీ నోటీసు ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలు అంతా గమనిస్తున్నారని, రేవంత్‌రెడ్డికి రికవరీ నోటీసులు ఇచ్చేరోజులు వచ్చాయన్నారు. కొత్త రేషన్‌కార్డులు వెంటనే ఇవ్వాలన్నారు. మెగా డీఎస్సీ ఎక్కడికి పోయిందో చెప్పాలన్నారు. ప్రతీ విషయంలో నోరుజారి మాట్లాడుతున్నారని, ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. దమ్ముంటే స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టాలని అన్నారు. ఎన్ని డ్రామాలువేసినా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు నిలదీస్తామని, ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు పట్టణ బీఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు అడపా అప్పారావు, మండల, పట్టణ నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, కుంటా లక్ష్మణ్, ముద్దంగుల కృష్ణ, నూకారపు రమేష్, శంకర్‌రెడ్డి, కట్టా రాజ్‌కుమార్, వేర్పుల సురేష్, తాతారమణ, సృజన్, రంజిత్‌లు పాల్గొన్నారు.

## ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

**- ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం.రాజేందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



మణుగూరు మున్సిపల్ కార్మికులకు ఏరియర్స్ వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షులు ఎం.రాజేందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎన్నోరకాల సమస్యలతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అన్నివిభాగాల్లో సుమారు 56మంది విధులు నిర్వహిస్తున్నారని, వీరంతా చాలీచాలని వేతనాలతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారన్నారు. సుమారు 2సంవత్సరాల ఏరియర్స్ కార్మికులకు అందజేయాల్సి ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఏరియర్స్ చెల్లించడంతో పాటు ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలనే డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసును మున్సిపల్ అధికారులకు అందజేయడం జరిగిందన్నారు. సమస్యలు పరిష్కారం కాకుంటే ఆగస్టు 3 తర్వాత ఎప్పుడైనా సమ్మెలోకి వెళ్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.వెంకటేశ్వర్లు, పి.లక్ష్మినారాయణ, నర్సింహారావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పినపాక మండలానికి చెందిన 9మంది లబ్ధిదారులకు రూ.2లక్షల 50వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్‌సీసీలో ప్రతిభ

**- హరికృష్ణకు అభినందనలు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



మణుగూరు ప్రభుత్వ గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో బీజెడ్‌సీ చదువుతున్న హరికృష్ణ ఎన్‌సీసీ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జూనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అకోజ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం 11వ తెలంగాణ బెటాలియన్ ఖమ్మం ఎన్‌సీసీ కార్యాలయంలో ప్రతిభ కనబరిచిన హరికృష్ణకు ఎన్‌సీసీ కల్నల్ నవీన్‌యాదవ్ అవార్డును అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రత్యేకంగా హరికృష్ణను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించి తోటి విద్యార్థులు హరికృష్ణను ఆదర్శంగా తీసుకొని కళాశాలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ స్టాఫ్ శేఖర్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు సొసైటీలో 209మంది రైతులకు రుణమాఫీ

**- డీసీసీబీ బ్యాంకు మేనేజర్ బాలరాజు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 19 :*



మణుగూరు సొసైటీకి చెందిన 209మంది రైతులకు రుణమాఫీ అయినట్లు డీసీసీబీ బ్యాంకు మేనేజర్ బాలరాజు తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు సొసైటీ పరిధిలోని 209 మంది రైతులకు తొలివిడతగా రూ.73,45,034 రుణమాఫీ అయ్యింద న్నారు. మిగిలినవారికి కూడా త్వరలోనే రుణమాఫీ వస్తుందని ఆయన తెలిపారు.




# మొక్కలను పెంచుదాం..వాతావరణాన్ని కాపాడుకుందా

## -పురపాలకం ఆధ్వర్యంలో వనమహోత్సంను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

మొక్కలను పెంచుదాం..వాతావరణాన్ని కాలుష్యం నుంచి కాపాడుకుందాం అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 75వ వనమహోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మొక్కలను నాటి ప్రారంభించారు. ఇల్లెందు చెరువుకట్ట వద్ద ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య మొక్కలను నాటి మాట్లాడారు. పచ్చని చెట్టు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లెందు పురపాలకం పరిధిలోని ప్రతి ఒక్కరు మొక్కలను నాటి పట్టణాన్ని ఆకుపచ్చగా మార్చాలని అన్నారు. ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని పురపాలక అధికారులు చేపట్టారని తెలిపారు. మొక్కలతోనే భావితరాలకు కాలుష్యరహిత వాతావరణాన్ని అందించగలమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా





తీసుకుందని వనాల అభివృద్ధితో వర్షాలు సైతం సమృద్ధిగా కురుస్తాయని తెలిపారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో మొక్కలను పెంచుకోవడం వల్ల ఆ ఇల్లు ఎంతో ఆహ్లాదంగా ఉంటుందని అన్నారు. అనంతరం ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ గతంలో చేపట్టిన హరిత హారం కార్యక్రమంలో ఇల్లెందు పురపాలకంను ఉత్తమ పురపాలకంగా అవార్డును సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ వన మహోత్సవ కార్యక్రమాన్ని సైతం పాలకవర్గం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి రాష్ట్రంలోనే నెం.1 మున్సిపాలిటీగా గుర్తింపును సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పురపాలక ప్రజలు వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పలువురికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ కమిషనర్ యాదగిరి, డీఈ నవీన్, మేనేజర్ అంకుశ్‌షావళి, ఏవో శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ ఐ శ్రీనివాస్, ఏఈ కుమార్‌స్వామి, శంకర్, కౌన్సిలర్లు వాంకుడోత్ తారా, రవి, కటకం పద్మావతి, సయ్యద్ ఆజాం, ఎలమందల వీణ, తోట లలితశారద, రేళ్ళ నాగలక్ష్మి, సిలివేరి అనిత, కడకంచి పద్మ, సంద బిందు, చీమల సుజాత, గిన్నారపు రజిత, పాబోలు స్వాతి, పత్తి స్వప్న, మొగిలి లక్ష్మి పాల్గొన్నారు.

# అందజేస్తున్న ఎమ్మెల్యే కోరం

## కళ్యాణలక్ష్మి-షాదీముభారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

కళ్యాణలక్ష్మి-షాదీముభారక్ చెక్కులను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని వైసీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రజలకు ఎన్నికలకు ముందుకు ఇచ్చిన హామీలను తూచాతప్పకుండా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొస్తామని ప్రజలకు ఎటువంటి సమస్యలున్నా పరిష్కరిస్తామని అన్నారు. ఇప్పటికే ఇచ్చిన 6గ్యారెంటీలను అమలు చేయడంతోపాటుగా అందరూ ఆశ్చర్యపోయేలా విమర్శకులు సైతం నోటిమీద వేలేసుకునే విధంగా రూ.2లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. రైతుల రుణమాఫీతో తెలంగాణ రైతాంగం ఎంతో హర్షం వ్యక్తం చేస్తుందని రైతులు సంబురాలు జరుపుకుంటున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే ప్రజల ఆకాంక్షమేరకు ప్రజాపాలనను కొనసాగిస్తున్న తరుణంలో వచ్చే ఐదేళ్లలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ చందబ్రాను, తహసిల్దార్ రవికుమార్, ఎంపీడీవో ధన్‌సింగ్, సిఐ.సత్యనారాయణ, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, పార్టీ పట్టణ అధ్యక్షుడు డానియేల్, జాఫర్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా ప్రీనివాస్, సతీశ్, తాటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాగ్రత్తలపై ఆటో ప్రచారం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని పలువాగులను, చప్టాలను తహసిల్దార్ రవిమాకుర్, ఎంపీడీవో ధన్‌సింగ్, సిఐ బత్తుల సత్యనారాయణలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు వర్షాలు కురుస్తున్న క్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రమాదాలపట్ల అప్రమత్తం చేస్తున్నట్లు తెలిపారు. నిర్విరామంగా కురుస్తున్న వర్షాల వల్ల పలు ప్రధాన రహదారులతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే మార్గంలో ఉన్న చప్టాలు, వాగులు పొంగిపొర్లే క్రమంలో ప్రజలు వాటిని దాటేందుకు సాహిసించకూడదని అన్నారు. ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు వాగులు, చప్టాలు దాటే ప్రయత్నంలో వరద ఉధృతికి కొట్టుకుపోయే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో శిథిలావస్థలో ఉన్న భవనాలు, మట్టిగోడల పట్ల ప్రజల జాగ్రత్తలు పాటించాలని వర్షాలకు కూలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో ముఖ్యంగా విద్యుత్తు స్తంభాలను ముట్టుకోవడం ప్రమాదకరమన్నారు. వర్షాలు పడే సమయంలో ఎవ్వరూ బయటకు రావొద్దని పడిగులు పడే అవకాశం ఉన్నందున చెట్లకింద ఉండకూడదని తెలిపారు. అంతే కాకుండా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చే విధంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆటోను ఏర్పాటు చేసి వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మైక్ ద్వారా ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.



# అధైర్యపడొద్ద అండగా ఉంటా

## -పలువురిని పరామర్శించిన మడత

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణం, మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ మడత వెంకట్‌గౌడ్ పరా



మర్శించారు. శుక్రవారం పట్టణంలోని 8వ వార్డుకు చెందిన బొగ సారయ్య అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సపొంది ఇంటికి వచ్చిన నేపథ్యంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శోభన్‌కు గుండెకు స్టంట్ వేసిన విషయాన్ని తెలుసుకుని ముకుందాపురంలోని ఆయన నివాసానికి వెళ్లి అరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకుని మనోధైర్యాన్ని నింపారు. 19వ వార్డుకు చెందిన ఏక్తా హౌస్ టీమ్ సభ్యుడు స్వామి కుమారుడికి ద్విచక్రవాహనం డీకొట్టడంతో కాలు ఫ్యాక్చరైన విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాణాల శ్రీనివాస్, మామిడి శివ, మున్నాఫ్; రాజేశ్, పెద్దినేని హరినాథ్‌బాబు, శేఖర్, పాలడుగు రాజశేఖర్, జేమ్స్ విక్కి, సదా, గోపి, విన్న, సాజిద్, జలాల్ పాల్గొన్నారు.

# 5వ మహారాష్ట్ర సభను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో ఈ నెల 21న తెలంగాణ ప్రనగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 5వ మహాసభలను నిర్వహించనున్నట్లు ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి తెలిపారు. శుక్రవారం స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కార్మిక వ్యతిరేక 4లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఆటో,మోటార్ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఆటో,మోటార్ వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లెందులో నిర్వహించనున్న రాష్ట్ర మహాసభలను సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు కొప్పుల శ్రీనివాస్, నరాటి వెంకటేశ్వర్లు, రామిశెట్టి నర్సింహారావు, తొగర సామెల్, నూనేశ్వర్‌రావు, రాజులోథ్, రేసు అంజయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన యంత్రాంగం

*అశ్వారావుపేట రూరల్, జూలై 19 ప్రభాతవార్త:*

మండలంలోని పెదవాగు ప్రాజెక్టుకు గండి పడటంతో దాని ప్రభావంతో ముంపుకు గురైన వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికార యంత్రాంగం పర్యటించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఇరిగేషన్ అధికారులు గుమ్మడవల్లిలో పర్యటించి దెబ్బతిన్న ప్రాజెక్టును పరిశీలించారు. ప్రాజెక్టుకు పడిన గండితో ప్రాజెక్టులోని నీరు మొత్తం దిగువకు వెళ్ళగా రహదారులు కొట్టుకుపోగా పంట పొలాలు నీట మునిగాయి. పలు గ్రామాలు ముంపునకు గురయ్యాయి. ఆయా ప్రాంతాల్లో అధికారులతో కలిసి పర్యటించిన జారె ప్రజలతో మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ ధైర్యంగా ఉండాలని నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందేలా చూస్తామని, నష్టపరిహారం అంచనా వేస్తామని అన్నారు. అదే విధంగా ప్రాజెక్టు మరమ్మత్తుల విషయంలో కూడా నాయకులు, అధికారులతో మాట్లాడతామని అన్నారు. ముంపు ప్రాంతంలో పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారికి నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్‌తో కలిసి జారె భోజనాలు ఏర్పాటు చేసి వారికి వడ్డించారు. అక్కడ నుండి కన్నాయిగూడెంలో పర్యటించిన జారె దెబ్బతిన్న రోడ్లు, పంటలను పరిశీలించారు.










## విద్యుత్ అంతరాయాలతో ఇక్కట్లు

*దమ్మపేట, జూలై 19 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయాలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో ఎప్పుడు పడితే అప్పుడు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తుండటంతో నానా అవస్తలు పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అంతే కాకుండా సరైన సమాచారం కూడా ఇవ్వకుండా విద్యుత్ సరఫరాను గ్రామాల్లో నిలిపివేస్తున్నారు. దీంతో వ్యాపారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో రాత్రి సమయాల్లో కారుచీకట్లు కమ్ముకుంటున్నాయి. ఒక పక్క వర్షాలు పడుతున్న నేపధ్యంలో తీవ్రమైన విద్యుత్ కోతలతో కరెంట్ పోయిన సమయంలో నరక యాతన పడాల్సి వస్తుందని, విష పురుగులతో భయపడాల్సి వస్తుందని పలువురు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. అంతే కాకుండా వ్యవసాయానికి సంబంధించి కూడా సరైన సమయంలో కరెంట్ లేక పోవడంతో పంటలకు నీరు అందించేందుకు పడిగాపులు కాయల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటికి తోడు విద్యుత్ హెచ్చు తగ్గులు కారణంగా గృహోపకరణాలు కాలిపోతున్నాయనే ఆరోపణలు కూడా ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్నాయి. గతంలో ఈ పరిస్థితులు లేవని గత నాలుగు, ఐదు నెలలుగా తీవ్రమైన విదు య్త్ కోతలతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రజలు ఇబ్బంది పడకుండా విద్యుత్ సరఫరాను అందజేయాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

## బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలి:ఎంపిపి

*అశ్వారావుపేట రూరల్, జూలై 19 ప్రభాతవార్త:*

మండలంలోని గుమ్మడవల్లి పెదవాగు ప్రాజెక్టుకు పడిన గండితో నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం




చర్యలుచేపట్టాలని ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కోరారు. శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతంలో ఎంపిపి పర్యటించారు. అక్కడే పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్, ఎస్పీలకు పలు సమస్యలను వివరించి బాధితులకు, రైతులకు నష్టపరిహారం అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. వందల ఎకరాల్లో పంటలు నష్టపోగా జీవలు కొట్టుకుపోయాయని అన్నారు. అదే విధంగా ప్రాజెక్టుకు పడిన గండిని వెంటనే పూడ్చాలని డిమాడ్ చేశారు

## పండ్ల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

*అశ్వారావుపేట రూరల్, జూలై 19 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గుర్రాలచెర్వు గ్రామ సమీపంలో స్వయంభుగా వెలసిన శ్రీశ్రీశ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం భక్తులు ఆషాడ మాస ప్రత్యేక పూజా కార యక్రమాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో పలు రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించగా అమ్మవారు భక్తులకు పండ్ల అలంకరణలో దర్శనమివ్వడం జరిగింది. ఆషాడ శుక్రవారం పురష్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.



## బాధితులకు ఆహారం ఏర్పాటు

*అశ్వారావుపేట రూరల్, జూలై 19 ప్రభాతవార్త*

జనసేన పార్టీ నియజకవర్గ ఇంచార్జి దేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో



వర్షాలతో నిరాశ్రయులైన బాధితులకు ఆహారం ఏర్పాటు చేశారు. శుక్రవారం వేలేరుపాడు మండలం అల్లూరినగర్‌లో పర్యటించి పోలవరం ఎమ్మెల్యే బాలరాజు చేతుల మీదుగా బాధితులకు భోజనాలు, బిస్కెట్ ప్యాకెట్‌లు, వాటర్ ప్యాకెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన వేలేరుపాడు, కుక్కునూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో మైసమ్మ పండుగ వేడుకలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మైసమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మున్సిపల్ అధ్వర్యంలో మైసమ్మ తల్లికి పూజాలు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పట్టణ అబివృద్ధి ధ్యేయంగా పారదర్శకంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. వర్షాలు వల్ల ప్రాణా నష్టం కాకుండా ఆస్తి నష్టం కాకుండా తలి దీవేనులు ఉండాలని అన్నారు. ప్రజలందరు అయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిలేలా చూడాలని మైసమ్మ తల్లి, పోచమ్మ తల్లి కోరారు. పోచమ్మకు బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ లావణ్య, గుండ్లపల్లి నీరజ, మురళి, సత్యనారయణ, దిడ్డి రాజు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గుమ్మడవల్లిలో వైద్య శిబిరం పరిశీలించిన ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, జూలై 19 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుమ్మడవల్లిలో శుక్రవారం ఆరోగ్య శిబిరం



నిర్వహించడం జరిగింది. పిహెచ్‌సి సిబ్బంది పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. అదే విధంగా రెండు రోజులుగా వర్షాలు పడుతున్న క్రమంలో గృహ సందర్శన చేసి నీటి నిల్వలు లేకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాగా ఈ శిబిరంలో 45 మందికి రక్తపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడవల్లి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

*దమ్మపేట, జూలై 19 ప్రభాతవార్త:*

విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదెలు మృత్యువాత పడ్డ సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని శ్రీరాపురం గ్రామానికి చెందిన మట్టపర్తి మంగమ్మకు చెందిన రెండు పాడిగేదెలు గ్రామ సమీపంలో మేతకు వెళ్ళగా ఓ విద్యుత్ స్తంభానికి తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై రెండు గేదెలు అక్కడికక్కడే మరణించాయి. వీటి విలువ రూ.1.40లక్షలు ఉంటుందని బాధిత మహిళ రైతు వాపోయారు



## సొసైటీ (సహకార సంఘం)లో 668మంది రైతులకు రుణమాఫీ

**మిగతా వారికి రుణమాఫీ వచ్చే అవకాశం : సొసైటీ కార్యదర్శి**

*కారేపల్లి, జూలై 19, (ప్రభాతవార్త) :*

సింగరేణి మండలం కారేపల్లి సహకార సంఘంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. లక్ష లోపు రుణాలు పొందిన 668 మంది రైతులకు రుణమాఫీ లభించిందని సహకార సంఘం కార్యదర్శి బొల్లు హన్మంతరావు శుక్రవారం తెలిపారు. కారేపల్లి సహకార సొసైటీలో రుణమాఫీకి 3,790మంది రైతులకు చెందిన రూ. 19.27కోట్లు జాబితా ప్రభుత్వానికి పంపించటం జరిగిందని, ఇందులో రూ. లక్ష లోపు అప్పు ఉన్న రైతులు 3,153మందికి రూ. 10.34కోట్లు మాఫీ కావాల్సి ఉన్నట్లు తెలిపారు. రూ. లక్ష లోపు రైతులు 668మంది గాను రైతులకు పంట రుణమాఫీ రూ. 2.06కోట్లు వచ్చినట్లు పేర్కొన్నారు. మిగిలిన రైతులు 2,485మంది రైతులకు గాను రూ. 8.28కోట్లు మాఫీ కావాల్సి ఉంటుందన్నారు. అయితే కొందరు రైతులకు రుణమాఫీ కాకపోవటానికి కారణం ఒకటి కంటే ఎక్కువ బ్యాంకులలో రుణాలు కలిగి ఉండటంతో పాటు భూమి పాసు బుక్కులు లేకపోవడంగా చెప్పవచ్చన్నారు. రేషన్ కార్డులు లేకపోవడంతో కుటుంబం గుర్తింపు జరగకపోవడం వీరికీ కూడా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని బట్టి త్వరలో రుణమాఫీ వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.

## తల్లిని హత్య చేసిన కుమారుడి అరెస్టు

**పెన్షన్ డబ్బులు ఇవ్వలేదని హత్య**

*కారేపల్లి, జూలై 19,, (ప్రభాతవార్త) :*

కన్న తల్లిని హత్య చేసిన కుమారుడిని కారేపల్లి పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి సంబంధించి సీఐ తిరుపతిరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..... కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండాకు చెందిన గుగులోత్ సక్రి ఈనెల 15 రాత్రి హత్యకు గురైంది. వృద్ధురాలు సక్రి సెల్ ఫోన్‌కు కూతుళ్ళు ఫోన్ చేస్తున్న ఎత్తక పోవటంతో 16వ తేదీ సాయంత్రం చుట్టుపక్కల వారు ఇంటికి వచ్చి చూడగా వృద్ధురాలు రక్తపు మడుగులో పడి ఉంది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీఐ డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపి విచారించారు. వృద్ధురాలి పెద్ద కుమారుడు గుగులోత్ భీముడు హైదారాబాద్‌లో ఉంటూ కూలీ పనులు చేస్తుంటాడు. డాగ్ స్క్వాడ్ గుగులోత్ భీముడు అత్తమామల ఇంటికి వెళ్లి వెతికారు. పోలీసులు ఆ దిశగా విచారణ చేపట్టారు. తన తల్లి పెన్షన్ డబ్బులు ఇవ్వక పోవటంతో హైదారాబాద్ నుండి భాగ్యనగర్‌తండాలోని తల్లి సక్రి ఇంటికి వచ్చి ఆమెను కర్రతో తలపై కొట్టి చంపాడు. అనుమానం రాకుండా ఇంటికి తలుపు బయట గొల్లం పెట్టి హైదరాబాద్ వెళ్ళిపోయాడు. భీముడు నేరం ఒప్పుకోవటంతో అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తిరుపతిరెడ్డి తెలిపారు.

## బారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పాల్వంచ సీఐ వినయ్‌కుమార్**

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*

భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ కోరారు. బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలను శుక్రవారం స్థానిక ఎస్సై రాజేష్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్బంగా స్థానిక అంబేద్కర్ కాలనీలోని ప్రజలతో ఆయన మాట్లాడుతూ .. ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, అలాగే ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగినా ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని అనవసరంగా వచ్చి ప్రమాదాల భారినపడవద్దని, చాపల వేటకు వెళ్లరాదని తెలిపారు. రైతులు, కూలీలు కూడా పొలం పనులకు వెళ్ళినప్పుడు వాగులు, వంకలు దాటి వెళ్లవద్దని రైతులు తమ పశువులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని కోరారు. వరదలు వచ్చిన అధైర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎస్సై రాజేష్

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*



ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో వరద ప్రభావం పెరిగే అవకాశం ఉండడంతో బూర్గంపహాడ్ గ్రామ శివారు నందు కిన్నెరసాని బ్రిడ్జిని శుక్రవారం స్థానిక యువతతో కలిసి ఆయన పరిశీలించారు. కిన్నెరసాని వాగు గోదావరి నది కలిసే ప్రాంతం అయినందున వరద ప్రభావం తొందరగా చేరుకుంటుందని, స్థానిక యువత తెలపడంతో ఈ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ యువజన నాయకులు, భజన ప్రసాద్‌కుమార్, చంద్రు బాలకృష్ణ, చిర్రా నాని, తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఆర్డీవో దామోదర్**

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ అన్నారు. వరద ప్రభావిత ప్రాంతమైన బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న కొల్లు చెరువును ఆంధ్ర, తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఉన్న కిన్నెరసాని బ్రిడ్జిని భద్రాచలం ఆర్డీవో దామోదర్ శుక్రవారం పరిశీలించారు. పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అవసరమైతే మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్, పోలీసు సహాయ సహకారాలు తీసుకోవాలని, అలాగే భద్రాచలంలో ఆర్డీవో కార్యాలయంలో అధికారులతో సంప్రదించాలని, రాబోయే 3 రోజులు వర్షాలు భారీగా పడే సూచనలు ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో పాటు వివిధ శాఖలకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-జిల్లా విద్యాధికారి ఎం.వెంకటేశ్వరచారి**

*బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) :*



బూర్గంపహాడ్ మండలంలోని పలు పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. మండలంలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పర్యవేక్షించారు. విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను పూర్తి స్థాయిలో ప్రధాన ఉపాధ్యాయులను ప్రతి రోజు ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులు విద్యాపరంగా కొంత వెనుకబడి ఉన్నారని, తెలుగు, గణితం, ఆంగ్లంలో కనీస సామర్థ్యాల పట్ల అవగాహన కల్పించాలని, ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఫిజియోథెరపి కేంద్రాన్ని పరిశీలించి, కేంద్రంలో దివ్యాంగులకు అందుతున్న సౌకర్యాల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వాళ్ల ప్రగతిని పరిశీలించి విద్యార్థినులకు గ్లాస్, ప్లేట్, కార్పెట్, బ్లాంకెట్‌లను అందజేశారు. డీఈవో వెంట సమ్మిళిత విద్యాకో.ఆర్డినేటర్ ఎస్కె సైదులు, ప్లానింగ్ కో.ఆర్డినేటర్ ఎన్.సతీష్‌కుమార్, మండల నోడల్ అధికారి యదుసింహారాజు, తదితరులు పాల్గొన్నారు.




## అనారోగ్యంతో జవాన్ మృతి

**భాగ్యనగర్‌తండాలో విషాదఛాయలు**

*కారేపల్లి, జూలై 19, (ప్రభాతవార్త) :*



విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరిస్తూ సెలవుల్లో కుటుంబ సభ్యులతో గడుపుదామని ఇంటికి వచ్చిన ఆర్మీ జవాన్ వైరలన ఫీవర్‌తో తీవ్ర అస్వస్థతకు గురై వైద్య చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం భాగ్యనగర్‌తండా గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా గ్రామానికి చెందిన తేజావత్ బాలాజీ (39) తీవ్రమైన జ్వర రావడంతో వైద్యం కోసం ఇల్లందు, ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. అయినా ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స అందించారు. సుమారు 2రోజులుగా చికిత్స పొందుతున్న బాలాజీ శుక్రవారం ఉదయం హైదరాబాదులో తుది శ్వాస విడిచారు. జవాన్ మృతితో భాగ్యనగర్‌తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలాజీకి భార్య రాజేశ్వరి, కుమారుడు రోహిత్‌సింగ్, కూతురు చాందిని ఉన్నారు. కాగా 2007వ సంవత్సరంలో జవాన్‌గా ఉద్యోగం సంపాదించిన బాలాజీ వివిధ హోదాలలో పనిచేస్తూ ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇండోటిబెట్ బోర్డర్ పోలీస్ 9వ బెటాలియన్ హెడ్ కాన్స్టేబుల్ (జనరల్ డ్యూటీ) గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 10న సెలవు నిమిత్తం భాగ్యనగర్‌తండాకు వచ్చారు. ఈ లోపే అనారోగ్యం బాలాజీ కుటుంబాన్ని చిన్నా భిన్నం చేసింది. బాలాజీ మరణ వార్త విన్న బంధువులు కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది. బాలాజీ కుటుంబానికి పలువురు మండల ప్రజలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కారాలు శనివారం జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యేచే చెక్కులు పంపిణీ

*కారేపల్లి, జూలై 19, (ప్రభాతవార్త) :*



కారేపల్లి మండలంలోని పలువురు లబ్దిదారులకు శనివారం కారేపల్లి మండల కేంద్రంలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ చేతుల మీదుగా అందజేస్తారని తహశీల్దార్ ఎస్ సంతోష్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్బంగా తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.... ఉదయం 10గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో చెక్కులు పంపిణీ జరుగుతుందని, ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరవుతారని తెలిపారు. లబ్దిదారులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ పేర్కొన్నారు.

## రుణమాఫీ సందర్బంగా ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకులు సన్మానం

*కారేపల్లి, జూలై 19,, (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసిన సందర్బంగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ని కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కొత్తగూడెంలోని ఆయన స్వగృహంలో కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేశ్వరస్వామి, దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, సొసైటి డైరెక్టర్ బానోత్ హీరాలాల్, జూలూరుపాడు మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, మైనార్టీ సెల్ నాయకులు గౌస్ పాషాలు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు పాలాభిషేకం



నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త:
ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయలు రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతాంగం తరుపున కృతజ్ఞతా పూర్వకంగా శుక్రవారం చెన్నారం గ్రామం లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటంకు ఆసొసైటీ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు పాలాభిషేకం చేసారు. చెన్నారం పిఏసిఎస్ సొసైటీలో మొదటి విడతగా 106 మంది రైతులకు గాను రూ.39,42,000లు రుణమాఫీ జరిగింది. రుణమాఫీ పొందిన రైతులకు మరల రుణాలు అందించనున్నట్లు సొసైటీ అధ్యక్షుడు వందనపు నాగేశ్వరరావు చెప్పారు. అలాగే, రైతుల రుణమాఫీ అమలు కోసం కృషి చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెన్నారం పిఏసిఎస్ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు, సొసైటీ డైరక్టర్ ఎస్.వీరబాబు, రైతులు కొవ్వూరి పుల్లయ్య, మానుకొండ వెంకటేశ్వరరావు, జోగుపర్తి కృష్ణ, సొసైటీ సిఇవో ఎవిఏ సత్యనారాయణమూర్తి, సిబ్బంది ప్రసాదు, రవి తదితరులు పాల్గొన్నారు.

# తృటిలో ప్రమాదం నుంచి బయటపడిన డేటా ఎంట్రీ ఆపరేటర్

**-తహసీల్దార్ కార్యాలయంలో ఊడిపడిన పైకప్పు స్లాబ్ పెచ్చులు**

**-దెబ్బతిన్న కంప్యూటర్-నిల్చిపోయిన రిజిస్ట్రేషన్‌లు**






నేలకొండపల్లి, జూలై 19 ప్రభాతవార్త:
నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం లోని తహసీల్దార్ ఛాంబర్ నందు శుక్రవారం హటాత్తుగా పైకప్పు స్లాబ్ పెచ్చులు ఊడి దబేల్‌మంటూ క్రింద పడటంతో రిజిస్ట్రేషన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కౌశిక్ తృటిలో ప్రమాదం నుంచి బయటపడ్డారు. హటాత్తుగా జరిగిన ఈ పరిణామంతో మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్‌తో పాటు రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయంకు వచ్చిన రైతులు, ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడి ఖంగుతిన్నారు. పైకప్పు నుంచి ఊడి పడిన స్లాబ్ పెచ్చులు రిజిస్ట్రేషన్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కౌశిక్ ముందు గల కంప్యూటర్ పై పడటంతో అదికాస్తా దెబ్బతిన్నది. దీంతో ఈ రోజు జరగవలసిన దాదాపు 50 మంది రైతులకు సంబందించిన భూముల రిజిస్ట్రేషన్ పనులకు ఆటకం ఏర్పడి అర్థాంతరంగా నిల్చిపోయాయి. ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయం సుమారు 30 ఏళ్ళ క్రితం నిర్మించిన పాత భవనం కావడం, దీనికి తోడు రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వలన భవనం పైన బాగా తడిచిపోయి నీరు నిల్చిపోయి నానడంతో భవనం పైకప్పు పెచ్చులు ఒక్కసారిగా ఊడిపోయి క్రింద పడ్డాయని రెవెన్యూ సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు మేల్కొని భవిష్యత్‌లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తహసీల్దార్ కార్యాలయం భవనం మరమ్మత్తుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పుల్లయ్యబంజర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం




కల్లూరు, జూలై 19, ప్రభాతవార్త
ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల ఋణమాఫీ నిధులను లబ్ధిదారుల రైతుల ఖాతాలో వేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో రైతులు, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి, సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బండెల రాధాకృష్ణ, బుర్రి వీరయ్య, రంగు లక్ష్మణరావు, పెద్దబోయిన శ్రీనివాసరావు, పెద్దబోయిన సాయి, కాకిత శ్రీనివాసరావు, కాకిత రామారావు, పెద్దబోయిన వెంకీ, రాజమండ్రి శ్రీను, బోబోలు లక్ష్మయ్య, అబ్బూరి శ్రీధర్‌రావు, యుగంధర్, పండు, రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్లూరు మండలంలోని 31 గ్రామ పంచాయితీల్లోనూ రైతు ఋణమాఫీ సందర్భంగా పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు.




# రైతుల పక్షపాతి కాంగ్రెస్


**పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్**



ఖమ్మం రూరల్, జూలై 19, ప్రభాతవార్త:
కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ అన్నారు. రైతు రుణమాఫీ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమల్లో భాగంగా రెండు లక్షల రుణమాఫీని చేయబో తున్నామని తెలిపారు. యాదగిరి లక్ష్మినరసింహాస్వామి సాక్షిగా అగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేదిలోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ వడ్డీలకు కూడా సరిపోలేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి నేడు లక్షలోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరిగిందని లక్ష యాభై వేల రూపాయల వరకు ఈనెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీని పూర్తి చేసారని తెలియజేశారు. ఈ రుణమాఫీ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులకు రైతులు రుణపడి ఉంటారన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**తహశీల్దార్ సిహెచ్ సుధాకర్**



కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త: కామేపల్లి మం దలంలోని కళ్యాణ లక్ష్మీ లబ్ధి దారులకు కామేపల్లి రైతు వేదికలో శనివారం ఉదయం 11గంటలకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం

**మద్దులపల్లిలో శాశ్వత భవనం ఏర్పాటుకు మంత్రి పొంగులేటి కృషి కాంటూర్ సర్వే పూర్తిచేసిన జెఎన్టీయూ అధికారులు**

ఖమ్మం రూరల్, జూలై 19, ప్రభాతవార్తం
మంత్రి పొంగులేటి చొరవతో పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి రెవిన్యూ పరిధిలో కళాశాలకు కేటాయించిన ముప్పై ఎకరాల్లో శాశ్వత భవనం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గత ప్రభుత్వం ఎన్నికల స్టంట్‌లో భాగంగా జెఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించినప్పటికి దాని నిర్మాణంపై శ్రద్ధ పెట్టలేదు. ప్రస్తుతం కళాశాలను అద్దె భవనంలోనే కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలేరు నియో జకవర్గ ఎమ్మెల్యే తెల ంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొ ంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని కళాశాలకు శాశ్వత భవనం ఉండేలా కృషి చేస్తున్నారు. జెఎన్టీయూ హెచ్ డైరెక్టర్లు, ప్రొఫెసర్లు డాక్టర్ వి.వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ బి.రవీంద్రరెడ్డి, డాక్టర్ డి.రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ సర్వేయర్ సతీష్‌రెడ్డి పర్యవేక్షణలో ఈ సర్వే నిర్వహించారు. త్వరలోనే శంకుస్థాపన చేసేందుక అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు జెఎన్టీయూహెచ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# బేతుపల్లి చెరువుకు జల కళ

### 17 అడుగులకు చేరిన నీటి మట్టం

### చెరువును పరిశీలించి అధికారులను

### అప్రమత్తం చేసిన డా. మట్టా

*మేడారం, జూలై 19, ప్రభాతవార్త:*

గత మూడు రోజుల నుండి ఎడతెరపి లేకండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సత్తుపల్లి మండలం, బేతుపల్లి పెద్ద చెరువుకు భారీగా వర్షపునీరు చేరడంతో జల కళ సంతరించుకుంది. ఎడతెరపి లేకుండా రుస్తున్న వర్షం ప్రభావంగా ఎగువ ప్రాంతం మల్లెపూలవాగు నుండి పెద్ద ఎత్తున వరదనీరు



చెరువులోకి చేరడంతో 16 అడుగుల సామర్థ్యాన్ని మించి అధనంగా మరో అడుగు చెరవులోకి చేరడంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ శుక్రవారం ఇరిగేషన్ శాఖ అధికారులతో చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న ఈ వర్షం ఇంకా కొనసాగుతుండటంతో ఈ చెరువులోకి నీరు చేరే అవకాశం



ఉన్న దృష్ట్యా నీటి పారుదలశాఖ అధికారులు, దిగువ ప్రాంతాలకు చెందినటువంటి గ్రామాల ప్రజలను మరియు రైతులను అప్రమత్తం చేయాల్సిందిగా డా. మట్టా దయానంద్ సూచించడం జరిగింది. చెరువు సామర్థ్యాన్ని మించి నీరు చేరడంతో గత మూడు రోజుల క్రితం ఈ చెరువు నుంఇ ఎన్టీఆర్ కెనాల్ ద్వారా వేంసూరు మండలంలోని 48 చెరువులకు మరియు సత్తుపల్లిలోని 6 చెరవువులకు నీటిని విడుదల చేయడం జరిగింది. ఆ నీరు వేంసూరు మండల చెరువులకు కూడా నీరు చేరుకోవడం జరుగుతుంది. ఈ నీటి ద్వారా వేంసూరు మండల రైతాంగం రెండు పంటలు పండించుకును భాగ్యం కలుగుతుంది. చెరువులోనీటి సామర్థ్యం 16 అడుగులకు మించి చేరుకోవడంతో చెరువు అలుగుపడి అలుగు ద్వారా నీరు వెళ్తున్నాయి. వర్షాలు కురుస్తున్న దృష్ట్యా దిగువ ప్రాంతాల గ్రామాల ప్రజలు నీటిలోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు తగ్గే వరకు జాగ్రత్తలు పాటించాలని నీటి పారుదల, రెవెన్యూ ఇతర శాఖల అధికారులను డా. మట్టా దయానంద్ అప్రమత్తం చేశారు. చెరువును సందర్శించిన వారిలో ఇరిగేషన్‌శాఖ ఇఇ శ్రీనివాస్‌రెడ్డి, సత్తుపల్లి , వేంసూరు మండలాల డీఈలు వెంకటేశ్వరరావు, మరియన్న, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నర్సింహారావు, గాదె చెన్నారావు, ఇమ్మడి ప్ర సాద్, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, పింగలి శామ్యుల్, ఎండి. కమల్ పాషా, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసిన ఏఐటియుసీ

*మేడారం, జూలై 19, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జేవీఆర్ ఓపెన్ కాస్టు గనిలో విధులు నిర్వహిస్తున్న ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు తాడూరు ఉపేంద్రాచారి జన్మదినం సందర్భంగా ఆస్పత్రిలో ఉన్నటువంటి రోగులకు బ్రెడ్, ఫ్రూట్స్, పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేవీఆర్ ఓపెన్ కాస్టు గనిలో ఉపేంద్రాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి కార్మికులు మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, ఏఐటియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు ధార భీమయ్య, బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి సూర్యప్రకాష్‌రావు, కోశాధికారి డి. నర్సింహారావు, ఫిట్ కార్యదర్శి జి. నర్సింహారావు, మోతీలాల్, వీరభద్రు, వెంకటేశ్వర్లు, బాలసుబ్రహ్మణ్యం, బి. అశోక్; సమంతా, శ్రావణ్ కుమార్, మల్లిఖార్జునరావు, కోణం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టును సాధించింది సీపీఎం పార్టీ

### రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాదయాత్ర

### ప్రాజెక్టును పాత డిజైన్ ప్రకారం కొనసాగించాలి....

### షరతులు లేకుండా రుణాలు అన్నింటిని మాఫీ చేయాలి...

### సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్

*కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:*

సీతారామ ప్రాజెక్టును సాధించింది సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాదయాత్ర అని సీతారామ ప్రాజెక్టును పాత డిజైన్ ప్రకారం కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆ ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని, ఎటువంటి షరతులు లేకుండా పాసుపుస్తకం మీద తీసుకున్నా రుణాలు అన్నింటిని మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ కామేపల్లి మండల ప్లీనరీ మండల కేంద్రంలో సీనియర్‌నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారుఈ ప్రాజెక్టును సాధించింది.... తమ్మినేని వీరభద్రం పాదయాత్రతోనే అని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ ప్రాజెక్టును నిర్మించాలని డిమాండ్ చేయడం వలన నిధులు మంజూరు చేసి నిర్మిస్తున్నారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని, రూ. 2లక్షల రుణమాఫీ ఏకకాలంలో వర్తింపచేయాలని, ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వాళ్ళందరికి ఇవ్వాలని, పోడు భూములకు పట్టాలివ్వాలని అన్నారు. సీతారామ ప్రాజెక్టు



నిధులు తక్షణమే విడుదల చేయాలని, కల్తీ లేని ఎరువులు, పురుగుమందులను రైతులకు ప్రభుత్వం అందించాలని, అర్హులైన వారందరికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని, తక్షణమే 6గ్యారంటీలు అమలు చేయకపోతే ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ప్లీనరీలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్‌రెడ్డి, మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, అరెం లక్ష్మీ, అడప ఉపేందర్, కిన్నెర రామచంద్రయ్య, గుండా వెంకట్‌రెడ్డి, ఎస్‌కె హుస్సేన్, రాంబాబు, అజ్మీర నవీన్, రామకృష్ణ, జానయ్య, భాగం రామారావు, రమేష్, గోపయ్య, సకినాలు శ్రీనివాస్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్: (4,5). పుచ్చకాయల వీరభద్రంకు ఘన సన్మానం.

# జక్కంపూడి కృష్ణమూర్తిని పరామర్శించిన స్నేహితులు

*తల్లాడ, జూలై 19, ప్రభాతవార్త*



అనారోగ్యంతో బాధపడుతున్న మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని ఆయన స్నేహితులు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కాసేపు వారు ఆయ నతో గడిపిన పాత జ్ఞాప కాలను గుర్తు చేసుకున్నారు. పరామర్శించిన వారిలో నాయకులు అనుమోలు బుద్దిసాగర్, ప్రవాస భారతీయులు, స్థానికులు జగ్గారెడ్డి, రమేష్, వెంకటేష్, సుబ్బారావు, పిచ్చిరెడ్డి, రామ్మోహన్‌రావు, వెంకటేశ్వరరావు, కృష్ణారావు తదితరులున్నారు.

# ప్రజల పక్షాన నిస్వార్ధంగా పనిచేసిన వ్యక్తి రాయల

*తల్లాడ, జూలై 19, ప్రభాతవార్త*



ప్రజల పక్షాన నిస్వార్ధంగా పనిచేసిన వ్యక్తి కామేడ్ రాయల చంద్రశేఖర్ అని సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా అన్నారు. మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కమిటి ఆధ్వర్యంలో రాయల చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జోహార్లర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరిగిన రైతాంగ పోరాటంలో కరోనాను సైతం లెక్కచేయకుండా పోరాటంలో పాల్గొన్న త్యాగజీవి రాయల అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పోరాటాల్లో పాల్గొనాలని, అదే ఆయనికి ఇచ్చేటటువంటి నిజమైన ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గొడ్ల పుల్లమ్మ, అనసూయ, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయల వీరభద్రంకు ఘన సన్మానం

*కామేపల్లి, జూలై 19 ప్రభాతవార్త:*

కామేపల్లి నూతన సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రంను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించారు. సొసైటీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన వీరభద్రంకు ఓబీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువాకప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు కాంగ్రెస్ అధిష్టానం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యువజనులు, ఓబీసీ సెల్ శ్రేణులు విరివిగా పాల్గొన్నారు.

# విస్తారంగా వర్షాలు..

**ఆనందంలో అన్నదాతలు**

**ఒక పక్క రుణమాఫీ, మరో పక్క వర్షాలు**

**జిల్లా వ్యాప్తంగా 514.4మిల్లీ మీటర్ల వర్షం**

**సగటు వర్షపాతం 24.5మిల్లీ మీటర్లుగా నమోదు**





**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గత 3,4 రోజుల క్రితం వరకు సరైన వర్షాలు లేక రైతులు ఆందోళన చెందారు. కాగా ప్రభుత్వం ఒక పక్క 2లక్షల లోపు రుణమాఫీ చేసి తీపి కబురు చెప్పగా మరో పక్క అన్ని మండలాల్లోనూ విస్తృతంగా వర్షాలు కురుస్తుండటం రైతులకు సంతోషం కలిగించే అంశంగా చెప్పవచ్చు. జిల్లా వ్యాప్తంగా గురువారం 514.4మిల్లీ మీటర్ల వర్షం కురవగా జిల్లా సగటు వర్షపాతం 24.5మిల్లీ మీటర్లుగా నమోదైంది. వచ్చే రెండు రోజుల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతవారణశాఖ చెబుతుంది. ఇప్పటికే మద్యతరహా నీటి ప్రాజెక్టు అయినా లంక సాగర్ రిజర్వాయర్ శుక్రవారం సాయంత్రం పూర్తిస్థాయిలో నిండి అలుగు పడింది. పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 16అడుగులు నీటి మట్టానికి చేరుకుంది. అదే విధంగా సత్తుపల్లి మండలంలో బేతుపల్లి చెరువు నిండి పూర్తిస్థాయిలో 17అడుగులకు చేరుకుంది. కాగా మరో బహుళార్థ సాధక ప్రాజెక్టు వైరా రిజర్వాయర్‌లో కూడా 8.5 అడుగులకు నీటి మట్టం చేరుకుంది. వైరా రిజర్వాయర్‌కు సహజంగా వర్షపు నీటితో నిండేందుకు పెద్ద ఎత్తున క్యాచ్‌మెంట్ ఏరియా ఉంది. దాదాపు 250 చదరపు కిలోమీటర్ల క్యాచ్‌మెంట్ ఏరియా వైరా రిజర్వాయర్‌కు ఉంది. కాగా జిల్లాలోని మరో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు నాగార్జున సాగర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా ఉన్న పాలేరు రిజర్వాయర్ మాత్రం ఎటువంటి నీరు రాలేదు. డెడ్ స్టోరేజి లెవల్‌లోనే కేవలం 5అడుగుల నీటి మట్టంతో పాలేరు వెలవెలబోతుంది. పాలేరు పూర్తిస్థాయి నీటి మట్టం 23అడుగులు కాగా 5అడుగులు మాత్రమే నీళ్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని పెద్దవాగు పూర్తిగా నిండటమే కాకుండా వరద ఉధృతి ఎక్కువై ఆనకట్టకు గండిపడిన విషయం తెలిసిందే. మూకమామిడి రిజర్వాయర్‌లోకి కూడా కొంత నీరు వచ్చింది. కిన్నెరసాని, తాలిపేరు పూర్తిస్థాయిలో నిండి వరద ఉధృత్తంగా ప్రవహిస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో ఇప్పటికే చెరువులు కుంటలు పెద్ద సంఖ్యలో నిండగా ఖమ్మం జిల్లా పరిధిలో మాత్రం వేళ్లమీద లెక్కపెట్టె సంఖ్యలోనే చిన్న చెరువులోకి నీళ్లు వచ్చాయి. రాగల రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో చెరువులన్ని పూర్తిస్థాయిలో నిండే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుత వర్షాలతో రైతులు ఈ సంవత్సరం వరినాట్లు ధైర్యంగా వేసుకొనే అవకాశం ఉందని కొందరు అంటున్నారు.

– వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి –

జిల్లాలో గురువారం వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. వేంసూరు మండలం అత్యధికంగా 64.6మిల్లీ మీటర్లు వర్షం కురవగా, తిరుమలాయపాలెం మండలంలో అత్యల్పంగా 9మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. సింగరేణి మండలంలో 17.2, కామేపల్లి 12.2, రఘునాథపాలెం 16.4, ఖమ్మం రూరల్ 14.2, కూసుమంచి 15.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కాగా నేలకొండపల్లి 10.2, ముదిగొండ 12.4, చింతకాని 23.2, ఖమ్మం అర్బన్ 15.2, కొణిజర్ల 21.8 మిల్లి మీటర్లు వర్షం కురవగా, ఏన్కూరు 22.2, కల్లూరు 45.8, పెనుబల్లి 34.8, సత్తుపల్లి 52.6, తల్లాడ 26.0, వైరా 25.2, బోనకల్ 24.2, మధిర 23.4, ఎర్రుపాలెం 28.4మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఇరిగేషన్ శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు.

## కన్నులపండుగ గా రామయ్య కల్యాణం



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం కన్ను లపండువగా సా గింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతా రోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వరదలపై అప్రమత్తంగా ఉండండి

**-సున్నంబట్టి గ్రామాన్ని సందర్శించిన ఆర్డీవో దామోదర్‌రావు**

**దుమ్ముగూడెం,జూలై19, ప్రభాతవార్త :**



గోదావరి వరదలు, వర్షాలు పట్ల నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం మండలంలోని గోదావరి పరివాహక గ్రామమైన సున్నంబట్టి గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించి గ్రామస్తులతో మాట్లాడారు. గోదావరిలో వరద పెరుగుతున్న దృష్ట్యా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గోదావరి నీటి మట్టం పెరుగుతుండడంతో జాగ్రత్తలు పాటించాలని ఏమైనా ఇబ్బందులు తలెత్తినే అధికారులను సంప్రదించాలని ఆయన ప్రజలకు తెలిపారు. గత వరదల అనుభవాల దృష్ట్యా వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అవసరమైతే తప్ప బయటికి రావొద్దు**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, జూలై 19 – ప్రభాతవార్త:**



జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రహదారులన్నీ జల మయమ య్యా యని, వాహన దారులు ప్రయాణాలు చేసేట ప్పుడు రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండి ఉండ టం వల్ల రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. రాబోయే రెండు రోజుల్లో కూడా భారీ వర్షాలు ఉన్నట్లు ఇప్పటికే వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసిందని, భారీ వర్షాల కారణంగా జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, నదులు పొంగి ప్రవహిస్తున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని ముంపు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఇతర శాఖలతో సమన్వయం పాటిస్తూ పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను పొంగిపొర్లు తున్న చెరు వులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆప దలో ఉన్న వారు డయల్ 100కు ఫోన్ చేసి పోలీ సు వారి సేవలను వినియోగించుకోవాలని అన్నారు.

# గిరిజనులు ఆర్థికంగా బలోపేతం కావడానికి సహకరించాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**



ఆదివాసీ గిరిజన మహిళలు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా వివిధ కళాకృతులు, పౌష్టికరమైన తినుబండారాలు తయారు చేసిన వాటిని అమ్మకాలు జరిపి ఆర్థికంగా బలోపేతం కావడానికి సహకరించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ అన్నారు. శుక్రవారం గిరిజన భవనంలో ట్రైఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ కళాకృతుల స్టాళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ కళాకృతులు భద్రాచలానికి వీఐపీలు సందర్శించినప్పుడే ఇవ్వడం జరుగుతుందని, అలా కాకుండా వీరు తయారు చేసిన ప్రతి వస్తువు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా మార్కెటింగ్ చేయడం వలన ఈ మహిళలు ఆర్థికంగా బలపడడమే కాక ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలు పేరు ప్రతిష్టలు అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తుందని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంలో తయారు చేసిన వస్తువులు, వివిధ గిరిజన తెగలు తయారు చేసిన వస్తువులను సేకరించి తెలంగాణ సెక్రటేరియల్ విఐపీలకు పంపించి వీరి యొక్క సాంప్రదాయాన్ని అందరికి తెలిసేలా ఆయన అన్నారు. ప్రస్తుతం వీరు తయారు చేసిన ఇతర వస్తువులను ట్రై ఫీడ్ సంస్థ వారు జాగ్రత్తగా పరిశీలించి వాటికి సరైన ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, మున్ముందు ఇంకా వేరే రకమైన వస్తువులు తయారు చేయడానికి వీరికి ప్రత్యేకంగా శిక్షణ అందించాలని అన్నారు. ఆదివాసీ గిరిన మహిళలు మీలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఈ సంస్థ వారు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడానికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజనరల్ డేవిడ్‌రాజ్, ట్రై ఫీడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, శంక, విశ్వ సురేష్‌బాబు, డీఎం జీసీసీ దావూర్, తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుముఖం పట్టిన తాలిపేరు

**-24 గేట్లు ఎత్తి 24వేల క్యూసెక్కుల నీరు విడుదల**

**చర్ల, ప్రభాతవార్త :**

తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు ఎగువనున్న ఛత్తీస్‌ఘఢ్ అటవీ ప్రాంతంలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద తాకిడి క్రమంగా తగ్గుముఖం పట్టింది. ప్రాజెక్టుకు చెందిన 24 గేట్లు 24వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతం నుంచి ఎంత వరద వస్తుందో అంతే మొత్తాన్ని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 74 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 71 మీటర్లుగా నమోదైంది.

